
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www corporatecommerce.in
94188 66666



సంపుటి : 24 | సంచిక : 25 | ది. 22-3-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం ట్రస్ట్ ఏర్పాటు

- ప్రతి రాజధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం...అన్ని రాష్ట్రాల సీఎంలకు లేఖ రాస్తాం
- తిరుపతిలో దేవలోక్, ఎంఆర్కేఆర్, ముంతాజ్ హెూటల్స్‌కు కేటాయించిన 35 ఎకరాలు రద్దు
- 24 క్లేమోర్స్ పేలినా బతికున్నానంటే వేంకటేశ్వరస్వామి భిక్షతోనే
- తిరుమలలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న సీఎం
- అనంతరం భక్తులకు అన్నవితరణ కేంద్రంలో భోజనం వడ్డించిన సీఎం, కుటుంబ సభ్యులు



**తిరుమల, మార్చి 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఇప్పటికీ చాలా గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు లేవు. ఆయా గ్రామాల్లో వెంకన్న ఆలయాల నిర్మాణాల కోసం నిధులు సేకరించేందుకు ట్రస్టు ఏర్పాటు చేస్తాం. నాడు ఎన్టీఆర్ అన్నదానం, నేను ప్రాణదానం కార్యక్రమాలు ప్రవేశపెట్టాం. మూడవ కార్యక్రమంగా ఆలయాల నిర్మాణాలను తలపెడుతున్నాం. మాధవ సేవ కోసమే ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్ట్‌కు వచ్చే నిధులు పగడ్బంధీగా ఖర్చు చేస్తాం. వేంకటేశ్వరస్వామి ఆస్తులు ఎవరు కబ్జా చేసినా వాటిని తిరిగి దేవుడికే చెందేలా చేస్తాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తన మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు వెంగమాంబ అన్నవితరణ కేంద్రంలో అన్నప్రసాదం స్వయంగా వడ్డించారు. అనంతరం మీడియాతో సీఎం మాట్లాడారు.

**వేంకటేశ్వరుడి ప్రాణభిక్షతోనే బతికున్నా..** దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నాం. ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలలో అన్నదానం చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నాం. తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. ఇప్పటికి విరాళాల ద్వారా రూ.2,200 కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటైంది. అన్నదానం ఒక మహత్తర కార్యక్రమం. ఇది శాశ్వతంగా జరుగుతుంది. నేను ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించా. మానవ సేవ మాధవ సేవ రెండూ ఉంటాయని ప్రాణ దానం తీసుకొచ్చాం. ఏడు కొండలు వేంకటేశ్వరస్వామి సొంతం. ఇక్కడ అపవిత్రం చేయడం, వ్యాపారాలు జరగకూడదు. గతంలో అసెంబ్లీలో ఏడుకొండలు కాదు 5 కొండలు అని వ్యాఖ్యానించినప్పుడు పోరాడాం. ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించి కిందకు వస్తున్న సమయంలో నాపై 24 క్లేమోర్‌మైన్స్ పేల్చారు. అన్ని క్లేమోర్స్ పేల్చినప్పుడు నేను ప్రాణాలతో బతికేవాడిని కాదు..సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రాణభిక్ష పెట్టారు. ఇందులో వేంకటేశ్వరస్వామి మహిమ ఏంటో ఆలోచించుకోవాలి. 24 క్లేమోర్ లు పేలితే ప్రాణాలతో తప్పించుకోలేరు. వేంకటేశ్వరస్వామి మహిమ వల్లే బతికాను.

**3 హెూటళ్లకు కేటాయించిన భూమి రద్దు చేస్తున్నాం..** గత ఐదేళ్లలో తిరుమల పవిత్రత కోసం చాలా పోరాటాలు చేశాం. అందుకే అధికారంలోకి వచ్చాక వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచే ప్రక్షాళన చేపడతామని చెప్పి చేశాం. కొండకు ఆనుకుని ఉన్న దేవలోక్, ముంతాజ్, ఎంఆర్కేఆర్ హెూటల్స్‌కు అనుమతులు ఇచ్చి 35.32 ఎకరాలు కేటాయించారు. ఈ కేటాయింపులను రద్దు చేస్తున్నాం. ఏడు కొండలు ఆనుకుని ఎవరూ వ్యాపారం చేయడం, అపవిత్రం చేయడానికి వీళ్లేదు. టీటీడీలో పని చేసే ప్రతి ఒక్కరినీ కోరుతున్నాం...వేంకటేశ్వర స్వామి పవిత్రను కాపాడటానికి ఒకడుగు ముందుకేయాలి గానీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవహరించ వద్దు. దేశం, ప్రపంచంలో వేంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటానికి కంకణం కట్టుకున్నాం. టీటీడీలో పని చేసేవారు హిందువులై ఉండాలి...ఇతర మతస్తులను గౌరవ ప్రదంగా మరోచోట అవకాశం కల్పిస్తాం. క్రిస్టియన్, ముస్లిం ఆలయాల్లో కూడా ఇతర మతస్తులు ఉండరు. ఏ మతానికి సంబంధించిన ఆలయాల్లో ఆ మతం వారే ఉంటారు. దేశంలోని అన్ని రాజధానుల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మించాలని సంకల్పించాం. దీనికోసం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాస్తాం. ప్రపంచ దేశాల్లో హిందువులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మిస్తాం.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## తెలంగాణలో అకస్మాత్తుగా రాళ్ల వాన - రైతులు తీవ్ర ఆవేదన



**హైదరాబాద్,మార్చి 21 (వార్తాప్రభ) :** తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు - పలుచోట్ల వడగళ్లవాన - ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులతో కురుస్తున్న వానకు మామిడికాయలు రాలిపడ్డాయి. మెదక్ పట్టణం జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగుపాటు పడటంతో సిద్దయ్య అనే వ్యక్తి ఇంట్లో సామాగ్రి ధ్వంసం అయింది. ఆ సమయంలో మనుషులు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.

**ఈదురు గాలి బీభత్సం ::** మెదక్ పట్టణంతో పాటు, మెదక్ రూరల్, పాపన్నపేట కోల్చారం మండలాల్లో ఉరుముల మెరుపులతో కూడిన వర్షం పడింది. కోల్చారం మండలం పోతంశెట్టి పల్లి వద్ద సుడిగాలి బీభత్సం సృష్టించింది. రోడ్డు వెంట ఉన్న చెట్లు కూలిపోయి రోడ్డుకు అంతరాయం కలిగించాయి. పోతంశెట్టిపల్లిలో కొన్ని రేకుల షెడ్లు పునాదులతో సహా తొలగిపోయి 200 మీటర్ల దూరంలో పడ్డాయి. కిరాణ సామాను చిందర వందర అయ్యాయి. పోతంశెట్టిపల్లి వైన్స్ సమీపంలో కరెంటు పోలు విరిగి పడి ఓ వ్యక్తికి రెండు కాళ్లు విరిగాయి. అతన్ని ఆసుపత్రికి తరించారు. ఏడుపాయలకు వెళ్లే దారిలో రేకుల షెడ్డు అమాంతం పైకి ఎగిరి ఆగి ఉన్న కారుపై పడింది. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అదృష్టవశాత్తు తప్పించుకున్నారు. ఏడుపాయల సమీపంలో అన్ని రేకుల షెడ్లులే కావడంతో ఒక్కసారిగా వచ్చిన ఈదురు గాలి బీభత్సం ప్రమాదస్థాయిలో కనిపించాయి. రోడ్డుపై ఆటో పడిపోయింది. ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. మెదక్ హైదరాబాద్ రోడ్డుపై చెట్టు అడ్డంగా పడడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు చేరుకొని ట్రాఫిక్ క్లీయర్ చేశారు.

**పలుచోట్ల వడగల్ల వాన ::** నిజామాబాద్ జిల్లాలో పలుచోట్ల వర్షం పడింది. ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లి మండలం వాడి గ్రామంలో వడగళ్ల వాన పడింది. దీంతో వరి ధాన్యం నేలరాలాయి. వడగళ్లవానకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి.

## రాజధానికి ఐటీ సొగసు

- అమరావతిలో తొలి ఐటీ టవర్ నిర్మాణానికి ఎల్అండ్‌టీ సిద్ధం
- ఎలక్ట్రానిక్ పదెకరాలు కేటాయించిన ప్రభుత్వం



**అమరావతి, మార్చి 21 (వార్తాప్రభ) :** ఒకపక్క రాజధాని అమరావతిలో నిర్మాణ పనులకు వేగంగా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం..మరో పక్క ఈ ప్రాంతాన్ని త్వరితగతిన అభివృద్ధి చేసేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. దీనిలో భాగంగా పలు సంస్థలకు ఏపీ సీఆర్డీఏ భూములను కేటాయించింది. ఈ కేటాయింపుల్లో భాగంగా మంగళగిరి సమీపంలోని నిడమర్రులో ఐటీ టవర్‌ను నిర్మించేందుకు ఎల్అండ్‌టీ సంస్థకు గురువారం 10 ఎకరాలు కేటాయించారు. అమరావతి నవ నగరాల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా నిడమర్రు వద్ద 6,577 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ సిటీని నిర్మించాలని గతంలో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదలనకు అనుగుణంగా ఇపుడు ఎలక్ట్రానిక్ సిటీ పరిధిలోనే ఐటీ టవర్ కోసం ఎల్అండ్‌టీ సంస్థకు భూమి కేటాయించారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో తొలినాళ్లలో సైబర్ టవర్స్‌ను నిర్మించిన తరహాలో అమరావతిలో కూడా ఐటీ రంగం అభివృద్ధికి దోహదపడే విధంగా దీనిని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ టవర్‌ను డీప్ టెక్ ఐకానిక్ భవనంగా తీర్చిదిద్దుతారు. రాబోయే కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీ ప్రధాన భూమిక పోషిస్తాయన్న అంచనా నేపథ్యంలో వాటికి అనుగుణంగా ఈ టవర్ నిర్మాణాన్ని చేపడతారు. ప్రస్తుతానికి రాష్ట్రంలో విశాఖ తరువాత మంగళగిరి ప్రాంతంలో మాత్రమే కొన్ని ఐటీ కంపెనీలు పనిచేస్తున్నాయి. అయితే హైదరాబాద్, బెంగళూరు మాదిరి అమరావతిని కూడా ఐటీ ఉద్యోగులకు ప్రధానకేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాజధాని ప్రాంతంలో తొలి ఐటీ టవర్‌గా దీనిని నిర్మించనున్నారు. నిడమర్రులో ఐటీ టవర్ నిర్మాణం పూర్తయ్యాక దానిని ఐటీ సంస్థలకు అద్దె ప్రాతిపదికన కేటాయించనున్నారు. దీనివల్ల వేలాది నిరుద్యోగ యువతకు రాజధానిలో ఉపాధి లభిస్తుందని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో సైబర్ టవర్స్‌ని నిర్మించడంతో పాటు గన్నవరం సమీపంలోని కేసరపల్లిలో మేధా టవర్స్‌ను అభివృద్ధి చేసిన అనుభవం ఎల్ అండ్ టీకి ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకునే సీఎం చంద్రబాబు అమరావతిలో ఎల్ అండ్ టీ సంస్థకే ఐటీ టవర్ నిర్మాణ పనులు అప్పగించారని తెలుస్తోంది.

## శాంతిభద్రతలను కాపాడే విషయంలో రాజీపడకండి

- చిన్నారులు, మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం
- ప్రతి 3 నెలలకోసారి శాంతిభద్రతలపై ఉన్నతస్థాయి సమీక్ష
- పటిష్ట భద్రతతో శాసనసభ సమావేశాల నిర్వహణ అభినందనీయం
- కలెక్టర్ల సదస్సును కూడా సమర్థవంతంగా నిర్వహిద్దాం
- నేరం జరగ్గానే నిందితులను పట్టుకోవడం మంచి పరిణామం
- 'హెల్మెట్' ధరించని వారిపట్ల సున్నితంగా వ్యవహరించాలన్న హెూంమంత్రి
- రౌడీయిజం తగ్గించేదిశగా రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టండి
- సరెండర్లు, ఏరియర్లు ఇప్పించాలని వినతి పత్రం అందజేసిన రాష్ట్ర పోలీస్ సంఘం ప్రతినిధులు
- అనకాపల్లిలో హిజ్రా హత్యపై ప్రభుత్వం, పోలీసుల స్పందన పట్ల కృతజ్ఞతలు తెలిపిన హిజ్రాలు
- డీజీపీ కార్యాలయంలో జరిగిన సమీక్షలో హెూంమంత్రి అనిత



**అమరావతి,మార్చి 21 (వార్తాప్రభ) :** నేరాల నియంత్రణలో టెక్నాలజీ చాలా కీలకమని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో రాజీపడవద్దని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. చిన్నారులు, మహిళల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు.నేరం జరగ్గానే నిందితులను పట్టుకోవడం మంచి పరిణామమని పోలీసు యంత్రాంగం కష్టాన్ని మెచ్చుకున్నారు. సీసీటీవీలు, డ్రోన్ల వంటి టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటే నేరాలను మరింత తగ్గించవచ్చన్నారు. మంగళగిరిలోని డీజీపీ ప్రధాన కార్యాలయంలో హెూంమంత్రి అనిత శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి 3 నెలలకోసారి శాంతిభద్రతలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సమీక్ష సమావేశం ప్రారంభమవగానే పటిష్ట భద్రతతో శాసనసభ సమావేశాల నిర్వహణకు కృషి చేసిన పోలీసులందరినీ హెూంమంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఈ నెల 25,26 తేదీల్లో జరగనున్న కలెక్టర్ల సదస్సుకు కూడా సమర్థవంతంగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో పురోగతిపై హెూంమంత్రి జిల్లాల ఎస్పీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్నూలు, నంద్యాల, కడప జిల్లాలలో ఇప్పటికే సుమారు 24వేల సీసీ కెమెరాలు ఇన్స్టాల్ అయినట్లు కర్నూలు రేంజ్ డీఐజీ తెలిపారు. జిల్లాల వారీగా డీజీపీ హరీష్ గుప్తా ఇచ్చిన లక్ష్యాలను చేరుకునే దిశగా కృషి చేస్తున్నట్లు హెూంమంత్రికి ఎస్పీలు వివరించారు. 'హెల్మెట్' ధరించని వారిపట్ల సున్నితంగా ముందుకెళ్లాలని నగర కమిషనర్లకు హెూంమంత్రి దిశానిర్దేశం చేశారు. అవసరమైనచోట కఠినంగా ఉంటూనే కొన్నిచోట్ల పట్టువిడుపుతో వ్యవహరించాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడుకోవడమే లక్ష్యంగా పోలీసులు నిర్వహిస్తున్న హెల్మెట్ డ్రైవ్‌ను హెూంమంత్రి ప్రశంసించారు. రెవెన్యూపరమైన కేసులలో మరింత వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ బాధ్యత నిర్వహించాలన్నారు. అందుకోసం రెవెన్యూ శాఖతో నిరంతరం పోలీస్ శాఖ సమన్వయం చేసుకోవాలన్నారు. న్యాయపరమైన చిక్కుముడులున్న కేసులపైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం, పబ్లిక్ న్యూసెన్స్ కేసులపైనా హెూంమంత్రి ఆరా తీశారు. వాటిని నియంత్రించేందుకు పాత రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని హెూంమంత్రి ఆదేశించారు. హెూంమంత్రి అనితను రాష్ట్ర పోలీస్ సంఘం ప్రతినిధులు కలిశారు. పోలీసులకు రావలసిన సరెండర్లు, ఏరియర్లను ఇప్పించాలని కోరుతూ వారు వినతిపత్రం అందజేశారు. సమీక్ష సమావేశం ముగించుకుని క్యాంపు కార్యాలయానికి బయలుదేరిన హెూంమంత్రి అనితని కొంతమంది హిజ్రాలు కలిశారు. ఇటీవల అనకాపల్లి హిజ్రా హత్య కేసులో ప్రభుత్వం, పోలీసుల స్పందనను మెచ్చుకుంటూ వారు ప్రత్యేకంగా హెూంమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఓ హిజ్రాకు సంబంధించిన పోస్టింగ్ గురించి హెూంమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్జీవో, వన్ స్టాప్ సెంటర్లలో గతంలో ఉద్యోగాలుండేవని ప్రస్తావించారు. చదువుకున్న అర్హతలను బట్టి గౌరవప్రదంగా ఉద్యోగం చేసి బతకాలనుకునే హిజ్రాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని హెూంమంత్రిని కోరారు. సమీక్షకు డీజీపీ హరీష్ గుప్తాతో పాటు ఐజీ,డీఐజీ స్థాయి పోలీస్ ఉన్నతాధికారులు, విజయవాడ, విశాఖపట్నం పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు, డీజీపీ కార్యాలయంలోని పోలీస్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయిందన్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**హైదరాబాద్,మార్చి 21 (వార్తాప్రభ) :** తెలంగాణలో గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 16.70 లక్షల కోట్ల నిధులు ఖర్చు చేశారని, అయితే ఆ మొత్తంతో ఏం నిర్మించారో, ఏం సాధించారో చెప్పాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆయన ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షల కోట్లు ఎందుకు ఖర్చు చేశారో నిలదీశారు. నాగార్జున సాగర్ నిర్మించారా? శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారా? ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించారా? విమానాశ్రయం నిర్మించారా? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక్కదానికే లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, అదీ కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. సింగరేణికి కూడా రూ. 77 వేల కోట్లు బకాయిలు పెట్టి పోయారని ఆరోపించారు. అసెంబ్లీ ఆమోదం లేకుండానే రూ. 2.30 లక్షల కోట్లను ఖర్చు చేసిన విషయాన్ని కాగ్ వెల్లడించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లలో ఏ గ్రామంలో అయినా డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించారా? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, నిధులను పూర్తిగా ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డును రూ. 7 వేల కోట్లకే 30 ఏళ్ల కాలానికి అమ్మేశారని ఆరోపించారు. తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని కూడా ముందే తీసుకున్నారని విమర్శించారు.

## అవసరమైన సహాయక చర్యలు అందించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**హైదరాబాద్,మార్చి 21 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆదిలాబాద్ , కరీంనగర్ జిల్లాలలో నేడు కురిసిన వడగళ్ల వాన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో నేడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు. వడగళ్ళ వాన వలన నెలకొన్న పరిస్థితులను ఆమె అడిగి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయక చర్యలు అందించాలన్నారు. రానున్న 48 గంటలలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని సూచన ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ ఆదేశించారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. అకాల వర్షాల వలన ఏర్పడే నష్టాల అంచనాలను ఏప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు అందించాలన్నారు.

## పోసానికి ఊరట... సీఐడీ కేసులో బెయిల్ మంజూరు

- పోసానికి బెయిల్ మంజూరు చేసిన గుంటూరు కోర్టు
- ఏపీలో పోసానిపై 19 కేసులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక పోసానికి తిప్పలు!



**అమరావతి,మార్చి 21 (వార్తాప్రభ) :** ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఊరట కలిగింది. గుంటూరు కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. సీఐడీ నమోదు చేసిన కేసులో పోసానికి బెయిల్ లభించింది. పోసాని బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టు బుధవారం విచారణ జరిపి తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. తిరిగి నేడు విచారణ జరిపి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని, తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ న్యాయవాదుల ద్వారా సీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కోర్టు తీర్పును వాయిదా వేసింది. కాగా, పోసానిని ఫిబ్రవరి 26న హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఏపీలో ఆయనపై 19 కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. అవార్డులకు సంబంధించిన సినీ పరిశ్రమలో విద్వేషాలు రగిల్చే వ్యాఖ్యలు చేశారని... చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయనపై ఫిర్యాదులు అందడంతో కేసులు నమోదు చేశారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ గరుడ.. 100 బృందాలతో తనిఖీలు

- మందుల షాపులు, మందుల ఏజెన్సీలపై దాడులు
- రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశానుసారం..



**విజయవాడ,మార్చి 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నిర్దేశానుసారం ఈగల్ టీమ్ ఐజీ మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్, స్థానిక పోలీసు లు, డ్రగ్స్ డిపార్ట్ మెంట్ ల ఆధ్వర్యంలో టీమ్ గా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి డ్రగ్స్ దుర్వినియోగంపై మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీల పై దాడులు నిర్వహించామని ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కొటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఐజీ ఆకే రవి కృష్ణ, తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, హెూం మంత్రి వంగలపూడి అనిత సూచనలకు అనుగుణంగా ఆపరేషన్ గరుడ ను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర డిజిపి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలపడమే లక్ష్యం పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గుణదలలో మందుల షాపు వద్ద పాత్రికేయులతో ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ ఈ తనిఖీలకు ఆపరేషన్ గరుడ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ ను నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ గరుడ లో భాగంగా శుక్రవారం ఉదయం గుణదలలో గల ముందుల షాపులో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. మెడికల్ షాప్స్ లో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని అటువంటి మందుల అమ్మకం జరుగుతుందేమో పరిశీలిస్తున్నామన్నారు. కొన్ని మత్తు ఇచ్చే టాబ్లెట్స్ ఇంజక్షన్స్ ను కొనుగోలు చేసి యువత బానిసలుగా మారుతున్నారు.. గంజాయిని కట్టడి చేస్తున్న నేపథ్యంలో యువత ఈవిధమైన నిబంధనలకు విరుద్ధంగా మందులను కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గతంలో కంటే కట్టుదిట్టంగా ఎన్ డి పి ఎస్ యాక్ట్ ను అమలు చేస్తామన్నారు. యువత ఇలాంటి మత్తు టాబ్లెట్ లకు బానిసలు కాకుండా ఉండాలని వారికి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు జరిపి ఇటువంటి అమ్మకాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ తెలిపారు. డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మందులకు సరిగా బిల్లులు ఇవ్వని వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మందులు అమ్మే మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# నవ్యాతి నవ్యం రామనామ ధ్యా(గా)నామృతం!!

- శ్రీరామనవమికి గోటితో ఒలిచిన తలంబ్రాలు
- శ్రీరాముడు అఖండ భరతావనికి నిత్య ఆరాధ్యనీయుడు
- మార్కండేయ శివాలయం అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**నవ్యాతి నవ్యం రామనామ ధ్యా(గా)నామృతం అని గోదావరిఖని మార్కండేయ శివాలయం అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం దేవాలయం ఆవరణలో 108 మంది పుణ్య స్త్రీలచే(ముత్తైదువులు)శ్రీ రామనవమి ఉత్సవాల సందర్భంగా గోటితో ఒలిచిన తలంబ్రాలను భద్రాద్రి రామయ్య దేవస్థానానికి చెందిన అర్చకులకు సమర్పించనున్నట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. గత ఏడేళ్ల కాలంగా గోటితో ఒలిచిన తలంబ్రాలను సమర్పిస్తున్నట్లు తెలిపారు. శ్రీరాముడు అఖండ భరతావనికి నిత్య ఆరాధ్యనీయుడు, ఆదర్శ పురుషుడు అని శ్రీరాముడి గొప్పతనాన్ని చాటి చెప్పారు. శ్రీరామ నీ నామం ఎంతో రుచిరా అని పాడుతూ మహిళలు వడ్లను గోటితో ఒలచడం అత్యంత విశిష్టతతో కూడిన ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, ఇంద్ర, బండారి రాజమల్లు, రాజేష్, రాజిరెడ్డి, మల్లయ్య, కొమురయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చన్న సేవలకు సివిల్ డిపార్ట్మెంట్ ఫిదా!!

- అవార్డు గ్రహీతకు అంగరంగ వైభవంగా సన్మానం
- కరోనా కష్టకాలం సేవలు ప్రశంసనీయమని కితాబు
- సేవలను ఆకాశానికి ఎత్తిన అధికారులు, ఉద్యోగులు





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి)** బుచ్చన్న సేవలకు సివిల్ డిపార్ట్మెంట్ ఫిదా అయినది. ఈ మధ్యకాలంలో తార ఆర్ట్స్ అకాడమీ అందజేసిన సేవా పురస్కార్ స్వీకరించిన సింగరేణి ఆర్జీవన్ సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధి కుందూరు బుచ్చయ్య సేవలను గుర్తు చేస్తూ శుక్రవారం ఉదయం సెక్టర్ 1 సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసులో ఎస్సీ వరప్రసాద్, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఐఎన్టీయూసీ నాయకులు, బుచ్చయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక నాయకులు, ఉద్యోగులు బుచ్చయ్య చేసిన సేవలను ఆకాశానికి ఎత్తి మరీ ప్రశంసించారు. కరోనా కష్టకాలంలో ఇంటి సభ్యులే పట్టించుకోని ఆనాటి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవ చేయడం మానవతా హృదయపు గొప్పసేవకు తార్కానమని కొనియాడారు. రాబోవు రోజుల్లో విధుల్లో, సేవలో ఇతర రంగంలో గొప్ప పేరు తెచ్చుకొని మరిన్ని అవార్డులు, రివార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కచ్చుకాయల సదానందం, గుండేటి శ్రీను, పూసాల శ్రీనివాస్, తుమ్మ రవి, మల్లేష్, తిరుపతి, రాజయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్‌కు యువకుని బలి!!

ఆర్థిక ఒత్తిడితో ఆత్మహత్య

10 లక్షలకు పైగా లాస్







**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతి నిధి)**బెట్టింగ్‌కు గోదావరిఖనిలో ప్రైవేటు ఉద్యోగం చేసే యువకుడు బలి అయ్యారు. వివరాల్లోనికి వెళ్తే మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన సాయి తేజ (25) బెట్టింగ్ యాప్ ల మోసానికి బలై సుమారు పది లక్షల పైగా పోగొట్టుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం పురుగుల మందు సేవించి ఆత్మహత్నయానికి ప్రయత్నించిన సాయి తేజ శుక్రవారం రాత్రి మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. బెట్టింగ్ యాప్తో అప్పుల పాలై కుటుంబాలు రోడ్డు మీదికి వస్తుండగా.. కొందరు అప్పులు తీర్చే మార్గాలు తెలియక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు అనేది జగమెరిగిన సత్యం. ఏది ఏమైనా ఈజీ మనీ ప్రాణాలు సైతం తీస్తుంది అనేది ఆత్మహత్యలను చూసిన ప్రతి ఒక్కరూ కళ్ళు తెరుచుకోవాలి అని పోలీసు అధికారులు, స్వచ్ఛంద సేవకులు, మేధావులు తెలియజేస్తున్న అంశం.

# అనురాగ్ లో ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవము

## అవగాహనా కార్యక్రమాలు










**కాప్రా,మార్చి 21: (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దిన సందర్భముగా యునైటెడ్ నేషన్స్ ఇచ్చిన థీమ్ (మా మద్దతు వ్యవస్థలను మెరుగు పరచండి) నకు అనుగుణంగా లిఅనురాగ్" మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల యందు గత మూడు రోజులుగా వివిధ కార్యక్రమములను చేపట్టారు. అందులో భాగంగా ఆటల పోటీలు, డ్రాయింగ్ పోటీలు మరియు ఉచిత దంత పరీక్షలూ ఏర్పాటు చేసినారు. మరియు డౌన్ సిండ్రోమ్ గురించి అవగాహన కల్పించడానికి ప్లే కార్డులను నేరెడిమేట్ క్రాస్ రోడ్స్, మరియు కుషాయిగూడ కూడల యందు ప్రదర్శించారు. శుక్రవారం ఈసందర్భముగా ప్రచురించిన పోస్టర్ ను కుషాయిగూడ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్ .భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ పోస్టర్లను తల్లిదండ్రులు కు, సంరక్షకులకు మరియు ఇతరులకు పంపిణీ చేసి, ముఖ్యప్రదేశాలలో ప్రదర్శిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో భాగంగా ఉదయం 11.30 గం. లకు పాఠశాల ఆవరణలో అనురాగ్ వ్యవస్థాపకులు డా. రామ్, డైరెక్టర్ శ్రీమతి బిందు, మరియు శ్రీమతి వాణి, పేరెంట్ డౌన్ సిండ్రోమ్ దిన సందర్భముగా జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రార్థన గీతం తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి దివ్యాంగులు ప్రదర్శించిన ఫాన్సీ డ్రెస్, సోలో డాన్స్ మరియు స్కిట్ లు అందరిని అలరించాయి. పోటీలలోని విజేతలకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమములో తల్లిదండ్రులు, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరము పౌష్టికవిలువలతో కూడిన భోజనమును అందరికి ఏర్పాటు చేసారు.

# వ్యవస్థలో మార్పుతో వికసిత్ భారత్!!

- యూత్ పార్లమెంటులో స్టూడెంట్స్ "ఫైరింగ్ స్పీచెస్"
- "ఒక దేశం ఒక ఎలక్షన్" నవ శకానికి నాంది
- సమయం ఆదాతో పాటుగా ఖర్చుల తగ్గుదల
- రాజ్యాంగ సవరణ దేశ భవిష్యత్తుకు ముందడుగు
- ఆలోచింప చేస్తున్న భిన్నమైన ప్రసంగాలు
- రిజల్ట్ ప్రకటన కోసం ఐదుగురు జ్యూరీ మెంబర్ల బృందం
- అత్యంత పారదర్శకంగా విజేతల ఎంపిక ప్రక్రియ
- సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్
- ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా
- నోడల్ ఆఫీసర్ డాక్టర్ సాంబశివరావు








**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**వ్యవస్థలో మార్పుతో వికసిత్ భారత్ సాధ్యం అనే డిగ్రీ విద్యార్థుల ప్రసంగాలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా, వికసిత్ భారత్ 2025 యూత్ పార్లమెంటు నోడల్ ఆఫీసర్ డాక్టర్ సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో "వన్ నేషన్ వన్ ఎలక్షన్" అనే అంశంపై మొదటి రోజు స్పీచ్(ఎలక్యూషన్) కాంపిటీషన్ అట్టహాసంగా ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉన్నదని తెలిపారు. యువత ఆలోచన పాజిటివ్ దృక్పథంతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి అని సూచించారు. సుమారు 150 మంది పైగా తమకు కేటాయించినటువంటి మూడు నిమిషాల సమయంలో తమ తమ ఉద్వేగ భరిత ప్రసంగాలను క్లుప్తంగా వివరించారు. యూత్ పార్లమెంటులో ఫైరింగ్ స్పీచెస్ విశేషంగా ఆకట్టుకున్నాయి. "ఒక దేశం ఒక ఎలక్షన్" నవ శకానికి నాంది అని, సమయం ఆదాతో పాటుగా ఖర్చులు విషయంలో తగ్గుదల ఉంటుందని, రాజ్యాంగ సవరణ దేశ భవిష్యత్తుకు ముందడుగు అని తెలిపారు. రిసల్ట్ ప్రకటన కోసం ఐదుగురు జ్యూరీ మెంబర్ల బృందం శ్రమతో మార్కులు కేటాయిస్తున్నట్లు, అత్యంత పారదర్శకంగా విజేతల ఎంపిక ప్రక్రియ శనివారం పూర్తవుతుందని తెలిపారు. కార్యక్రమానికి అందంతో పాటుగా వన్నెను చేకూర్చినారు కళాశాల లెక్చరర్ డాక్టర్ కిరణ్మయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, మాజీ ప్రిన్సిపల్, లెక్చరర్లు, ఆఫీస్ స్టాఫ్, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ కరువు!

*-కాలం చెల్లిన మెడిసిన్ విక్రయాలు*
*- అధిక ధరల అమ్మకాలు*
*తనిఖీ చర్యలు శూన్యం*




**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 21: (వార్తాప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండల కేంద్రంలో మెడికల్ షాపులలో అధిక ధరలకు మెడిసిన్ అమ్ముతున్న పట్టించుకున్న నాథుడు లేడు. కనీసం నామమాత్రంగానైనా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేసిన దాఖలు లేవని పలువురు వ్యాధిగ్రస్తులు చెబుతున్నారు. మందులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాలలో కాలం చెల్లిన మందులను అంటగడుతున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు నమ్మకం ఉన్న మెడిసిన్ షాప్ కు వెళ్తున్న వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఇష్టారాజ్యంగా మందులు ఇస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి లైసెన్స్ పొందిన వారే డ్రగ్స్ అమ్మాలని ఆదేశాలున్న ఆచరణ శూన్యమని అంటున్నారు. కొన్ని వ్యాధులకు మత్తునిచ్చే మెడిసిన్ అవసరం. అలాంటి వాటిని కొందరు యువత మత్తు కోసం వాటిని తీసుకున్నారనే ఆరోపణలు సుజాతనగర్ ప్రాంతంలో అనేకం. పర్యవేక్షణ లేకపోవడంతో అవగాహన లేని యజమానులే ఫార్మసిస్టులుగా వ్యవహరిస్తున్నారట. డ్రగ్స్ అధికారులు మెడికల్ షాపులను తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని సుజాతనగర్ ప్రాంతవాసులు కోరుతున్నారు.కొన్ని మెడికల్ షాపులు నిబంధనలు పాటించకుండా, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్నారని వాదనలు ఉన్నాయికొందరు మెడికల్ షాపుల యజమానులు డాక్టర్లలా సలహాలు ఇస్తూ, నిబంధనలు పాటించకుండా మందులు విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**గోదాముల్లో అక్రమంగా నిల్వ:** మెడికల్ షాపులకు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**లైసెన్స్, నిర్వహణ:** లైసెన్స్ ఒకరి పేరు మీద ఉండి, నిర్వహణ మాత్రం వేరొకరు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

**అనుమతి లేకుండా మందుల విక్రయం:** అనుమతి లేకుండా అనేక రకాల మందులను విక్రయిస్తున్నారని, మెడికల్ షాపుల దందా గురించి వార్తలు వస్తున్నాయి, యాంటీ డిప్రెషన్, నొప్పి, నిద్ర మాత్రలు కూడా అనుమతి లేకుండా విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**మెడికల్ షాపుల నిర్వాహకులు:**మెడికల్ షాపుల నిర్వాహకులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా ధనార్జనే ధ్యేయంగా తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు సంబంధిత అధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

వార్తా ప్రభ

# హైదరాబాద్

# రామగుండంలో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి!!

- వేలాది మంది ప్రయాణికుల కోసం స్టాప్ పెట్టాలి
- ఆదాయపు రైల్వే స్టేషనులో అదనపు హాల్ట్ అవసరం
- హైదరాబాద్, తిరుపతి, షిరిడికి ప్రత్యేక రైళ్లను నడపాలి

రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండంలో హాల్టింగ్ లేకుండా వెళ్లేటువంటి ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపాలి అని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎస్సీఆర్ జిఎంను కలిసి విజ్ఞప్తి పత్రం అందజేశారు. నవజీవన్, జైపూర్, గంగా కావేరి, స్వర్ణ జయంతి, గరీబ్ రథ్, హైదరాబాద్ మక్తల్ రైళ్లను ప్రయాణికుల సౌకర్యార్థం డిమాండ్ నేపథ్యంలో రామగుండంలో ఆపాలి అని కోరారు. హైదరాబాద్, తిరుపతి, షిరిడికి ప్రత్యేక రైళ్లను సరైన సమయంలో నడపాలి అని విజ్ఞప్తి పత్రంలో కోరినట్లు వివరాలను వెల్లడించారు. వినతి పత్రం అందజేశారు. రామగుండం నగర ప్రాధాన్యత, చుట్టు పక్కల ప్రాంతాల నుండి నిత్యం ఇక్కడకు వచ్చే వ్యాపార, వాణిజ్య, యాత్రికులకు కావలసిన రైళ్లు అందుబాటులో లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

# అసెంబ్లీలో అడుగుపెట్టిన లెజెండరీ లీడర్స్!!

సింగరేణిలో మారుపేరుల సమస్య పరిష్కరించండి

రామగుండం అభివృద్ధికై మరింత సహకారం అందించండి

సీఎం రేవంత్ రెడ్డిని కోరిన రామగుండం ఎమ్మెల్యే



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**శుక్రవారం అసెంబ్లీలో అడుగుపెట్టినారు లెజెండరీ లీడర్స్(సీఎం రేవంత్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్). కలిసి నడుస్తున్న సమయంలో ఎమ్మెల్యే సీఎం దృష్టికి పని అంశాలను తీసుకువెళ్లారు. దశాబ్దాల కాలంగా సింగరేణిలో ఉన్నటువంటి మారుపేరుల సమస్య, విజిలెన్స్ పెండింగ్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. అలాగే రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహకారం అందించే విధంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ అంశాలపై అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కోసం సుదీర్ఘ సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. "విల్ సూన్" అనే సీఎం మాటతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేయడం కొస మెరుపు.

# మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 21: (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయంలోని ముస్లిం ఉద్యోగులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ఉద్యోగులు కలెక్టర్ కు కురాన్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, సిపిఓ సంజీవరావు, ఏపీ ఆర్వో అజ్గర్ హుస్సేన్ అన్ని శాఖల ముస్లిం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## విశాఖ ఉక్కుపై విడతల వారీ 'ఊగిసలాట'!

ఆంధ్రుల హక్కుగా ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు విడతల వారీగా చెబుతున్న సమాధానాలు.. ఇస్తున్న లీకులు.. అనేక సందేహాలను అలానే పెంచి పోషిస్తున్నాయి. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌గా పేర్కొనే.. విశాఖ ఉక్కు పరిశ్రమ వ్యవహారం 2021లో తొలిసారి కుదుపునకు గురైంది. దీనిలో ప్రభుత్వానికి ఉన్న వాటాలను.. అమ్మేస్తున్నామని పార్లమెంటులో ప్రకటించారు. ఇది రాజకీయంగానే కాకుండా.. ఉద్యోగుల పరంగా కూడా.. తీవ్ర వివాదానికి దారి తీసింది.కేంద్ర ఆర్థిక శాఖ నేతృత్వంలోని పెట్టుబడుల ఉపసంహరణ కమిటీ... విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించి పూర్తిస్థాయిలో పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని సూచించిందని ఆనాడు కేంద్ర ఆర్థిక మంత్రి గా ఉన్న నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అయితే.. దీనిని ప్రైవేటీకరించవద్దంటూ.. అప్పటి సీఎం జగన్.. లేఖలు సంధించారు. ఇక, ఉద్యోగులు ఉద్యమబాట పట్టారు. నిరసనలు, ధర్నాల పేరుతో కొంత ఉద్యమం కూడా సాగింది.ఇక, అప్పట్లోనే కేంద్రం.. దీనిని ప్రైవేటీకరించి తీరుతామని చెప్పింది. నష్టాలు-కష్టాలు భరించలేని స్థాయి లో ఉన్నాయని స్పష్టం చేసింది. సొంతగా బొగ్గు గనులు కేటాయించని కారణంగానే విశాఖ ఉక్కు ఇబ్బం దుల్లో ఉందన్న కార్మికుల ఆవేదన కొనసాగింది తప్ప.. ఎక్కడా బ్రేకులు పడలేదు. కట్ చేస్తే.. ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం తలకో మాట చెబుతోంది. గత రెండు నెలల కిందట రూ.11,400 కోట్లను కేటాయించి.. ఉక్కు పరిశ్రమను గాడిలో పెట్టేందుకు సమ్మతిస్తున్నట్టు పేర్కొంది.ఇదే సమయంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి సైతం విశాఖలో పర్యటించి.. ఫ్యాక్టరీనీ ప్రైవేటీకరించ బోమన్నారు. కానీ.. మరోవైపు.. పార్లమెంటులో మాత్రం.. పెట్టుబడుల ఉపసంహరణ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి మార్పు లేదని ఆర్థిక శాఖ చెబుతోంది. తాజాగా బుధ, గురువారాల్లో పార్లమెంటు సభ్యులు సంధించిన ప్రశ్నలకు ఆర్థిక శాఖ ఈ సమాధానమే చెప్పడం గమనార్హం.2021లో పెట్టుబడుల ఉపసంహరణలపై నియమించిన కమిటీ విశాఖ ఉక్కు విషయంలో చేసిన సూచనల విషయంలో ఎలాంటి మార్పు లేదు%--% అని కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. దీంతో అటు కార్మిక సంఘాలు.. ఇటు రాజకీయ వర్గాలు కూడా.. తర్జన భర్జన పడుతున్నాయి. మరోవైపు.. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ పెండింగులో ఉంది. ఈ పరిణామాలతో విశాఖ ఉక్కు పరిస్థితి ఏంటన్నది చర్చగా మారుతుండడం గమనార్హం.

## బుడమేరు లీకేజీ నీటిలో స్నానానికి దిగి విద్యార్థి మృతి

### మరో విద్యార్థి క్షేమం



**ఇబ్రహీంపట్నం, మార్చి 21 (వార్తా ప్రభ ప్రతినిధి):** బుడమేరు లీకేజీ నీటి మడుగు ఓ విద్యార్థి ప్రాణాన్ని బలిగొంది. బుడమేరు డైవర్షన్ చానల్ కు గండిపడిన ప్రదేశంలో లీకేజీ అయి పొలాల్లోకి ప్రవహిస్తున్న నీటిలో శుక్రవారం మధ్యాహ్నం స్నానానికి దిగిన విద్యార్థి మునిగి మృతి చెందాడు. సేకరించిన సమాచారం ప్రకారం జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన బలుసపాటి కుమార్ (14), చావల రేవంత్ కుమార్ (14) స్థానిక జడ్పీ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్నారు. ఇందులో కుమార్ శుక్రవారం ఒంటిపూట బడికి వెళ్లగా, రేవంత్ కుమార్ వెళ్లలేదు. అయితే మధ్యాహ్నం పాఠశాల ముగిసిన తరువాత ఇంటికి వెళ్లకుండా ఇద్దరు కలిసి సైకిల్ పై కొండపల్లి శాంతి నగర్ వద్ద బుడమేరు కట్టకు వద్దకు వచ్చారు. రేవంత్ కుమార్ ఒడ్డున ఉండగా బలుసుపాటి కుమార్ లీకేజీ అవుతున్న నీటీ మడుగులో స్నానానికి దిగాడు. లోతు ఎక్కువగా ఉండటంతో మునిగిపోయి మృతి చెందాడు. సమాచారం అందుకున్న కవులూరు గ్రామస్థులు, స్థానికులు నీటిలో అతని కోసం గాలించి కొద్దిసేపటి తర్వాత మృతదేహాన్ని వెలికితీశారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏదీ శాశ్వతం!!

తరిగిపోవును ప్రాయము
చెదిరిపోవును అందము
స్థిరమైనవి జగతిలో
మంచియన్నది మాత్రము
వాడిపోవును పూవులు
ఆకు రాల్చును తరువులు
దాతృతత్వము మంచిది
కొండలాగ ఉండునది
మేఘాలు మాయమగును
మంచు పొగ సమసి పోవును
స్నేహబంధం గొప్పది
సృష్టిలో సాటిలేనిది
స్నేహమే శాశ్వతము
క్షమాగుణము బహు ఘనము
తెలుసుకొనుము సత్యాలు
అక్షర ఆణిముత్యాలు




-గద్వాల సోమన్న
,ఎమ్మిగనూరు

## అందరిని పిడిస్తున్న ఏకైక సమస్య మానసిక ఒత్తిడి

### డాక్టర్ రామారావు




**ఇబ్రహీంపట్నం, మార్చి 21(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరిని వేధిస్తున్న ఏకైక సమస్య మానసిక ఒత్తిడి అని, దానిని అధిగమించినప్పుడు విజయాలు సాధించవచ్చుని తెలిపారు విశ్వ మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రామారావు.స్థానిక నిమ్రా నర్సింగ్ కళాశాలలో శుక్రవారం నాడు కమ్యూనిటీ మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామారావు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో చిన్నవారి నుంచి పెద్దవారి దాకా ప్రతి ఒక్కరినీ పీడిస్తున్న సమస్య మానసిక ఒత్తిడి మాత్రమే అని అన్నారు. మన శక్తి సామర్థ్యాల గురించి మనం ఉన్నదానికన్నా బాగా ఎక్కువగా లేదా బాగా తక్కువగా ఊహించుకోవడం తగదని సూచించారు. దాని ఫలితంగా నిరాశకు గురికావడం, మన గురించి మనం ఆలోచించడం కన్నా ఇతరులలో తప్పులు ఎన్నడం, సమయానికి తిండి, నిద్ర లేకపోవడం, ఎక్కువగా పని చేస్తూ తీవ్రమైన అలసటకు గురికావడం ఒత్తిడికి గురి చేస్తుందని అన్నారు.ఒత్తిడి వల్ల మన నాడీవ్యవస్థలోనూ, నరాల్లోనూ రసాయనాల మార్పులు జరుగుతాయి. ఆ మార్పుల వల్ల రక్తపోటు, రక్తంలో కొలెస్ట్రాల్తో పాటు చక్కెర పాళ్లు పెరుగుతాయి. ఇది ఎక్కువయితే కుంగుబాటు లేదా డిప్రెషన్ వస్తుంది. డిప్రెషన్ వల్ల అనేక దుష్పరిణామాలు కలుగుతాయి.కనుక ఒత్తిడికి గురికాకుండా ముందే జాగ్రత్త పడటం, ఒత్తిడి ఎక్కువయినప్పుడు వాటినుంచి ఎలా బయటపడాలో తెలుసుకోవడం అత్యంత అవసరమని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేశ్వరి, విశ్వ మహిళా మండలి ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కేశవ, కళాశాల సిబ్బంది అఖిల్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమతమ రంగాల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి






**విజయవాడ పశ్చిమ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు తరగతి గదిలోనే కాకుండా వారివారి రంగాలకు చెందిన క్షేత్రస్థాయిల్లోనూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ అన్నారు. ఆ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా కొండపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను విద్యార్థులు శుక్రవారం పరిశీలించారు. 220 కేవీ సబ్‌స్టేషన్ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లో అత్యంత కీలకమైన కేంద్రమని. హైఓల్టేజ్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ కావటం, విద్యుద్ వినియోగదారులకు ముఖ్యమైన ఇంటర్ ఫేస్, ఆపరేషన్ స్థిరత్వం తదితర అంశాలపై విద్యార్థులకు అధికారులు వివరించారు. విద్యుత్ ఓల్టేజిని తగ్గించటం, వాటి సరఫరా తదితర విషయాలను విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కే సురేష్‌బాబు, అధ్యాపకులు డీ విజయలక్ష్మీ, డీడీవి ప్రసాద్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలుఈఈఈ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థులు ఎం శకుంతల, ఎం రమ్య, ఎం గాయిత్రి తదితరులు ఇటీవల ధనేకుల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నిర్వహించిన ధనుష్%-%2025 టెక్నికల్ ఫెస్ట్‌లో పలు బహుమతులను సాధించారు.ఈ సందర్భంగా వారిని కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బందరు అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

### మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలిపట్నం మార్చి 21: (వార్తాప్రభ ప్రతినిధి)**బందరు అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందించాలని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను కోరారు.బందరు స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మచిలీపట్నం నగర పరిధిలోని పాత రైల్వే స్టేషన్ నుంచి బందరుకోటకి వెళ్లే రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఇతర కూటమి నాయకులతో కలిసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో మచిలీపట్నం పోర్టు రోడ్డుకు ఎంతో ప్రత్యేకత ఉందని, గతంలో పోర్టుకు వెళ్లేందుకు ఈ రహదారిని ప్రధానంగా ఉపయోగించడం వల్ల పోర్టు రోడ్డుగా ప్రసిద్ధి చెందిందని నాటి సంగతులను మంత్రి గుర్తు చేశారు. తర్వాతి క్రమంలో రహదారి పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో అధ్వానంగా తయారైందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక స్వచ్ఛ బందరు కార్యక్రమంతో మొత్తం శుభ్రం చేశామన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డును మరింత సుందరీకరణగా తీర్చిదిద్దే క్రమంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి పచ్చదనంతో ఆహ్లాదకరంగా మార్చేందుకు నేటి కార్యక్రమంతో శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వం, కూటమి నాయకుల సహకారంతో నగరం మొత్తాన్ని ఇదే రీతిలో పచ్చదనంగా మార్చేందుకు, రహదారులను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా నగరంలో రహదారులకిరువైపులా ఉన్న ఆక్రమణలను ఇప్పటికే తొలగిస్తూ వస్తున్నామని, అయితే చేస్తున్న ఈ పనిని అతి తక్కువ మంది వ్యతిరేకిస్తున్నప్పటికీ అధిక మొత్తంలో ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, తమ సలహాలు, సూచనలతో బందరు అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.విజన్ 2047, పీ4 కార్యక్రమాలు పేదరికం లేని సమాజ నిర్మాణం, పరిశుభ్రత, సుందరీకరణ, పట్టణ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలన్నారు.నగరంలోని రహదారులపై పశువుల సంచారంతో ప్రమాదాలకు ముప్పుగా మారిందని, దీనిని అధిగమించేందుకు మంగినపూడి బీచ్ ప్రాంతంలో 15 ఎకరాలు కేటాయించి, పట్టించుకోని పశువులను అక్కడకు తరలించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని ముడా ఏరియాని సి ఆర్ డి ఏ రాజధాని పరిధిలోకి తీసుకువచ్చే విధంగా జిల్లాలోని ముఖ్య నాయకులతో త్వరలో ముఖ్యమంత్రిని కలిసి అభ్యర్థిస్తామన్నారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత రెండూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలని, ఆ స్ఫూర్తితో మచిలీపట్నం నగరాన్ని పచ్చదనంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు ఎంతో సహకారాన్ని అందిస్తున్నారన్నారని, వారి సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని, తలారి సోమశేఖర్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణీశ్రీ, మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజులు, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటాం

### బిజెపి ఎస్సీ మోర్చా మహిళా అధ్యక్షురాలు ఆకారపు విజయ కుమారి







**విజయవాడ పశ్చిమ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల పశ్చిమ లోని బీజేపీ ఎస్సీ మోర్చా మహిళా అధ్యక్షురాలు ఆకారపు విజయ కుమారి హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి చిట్టినగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని మోడీ , ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాబీజేపీ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షురాలు ఆకారపు విజయ కుమారి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న మాదిగల కల సాకారం అయిందన్నారు.గత 30 సంవత్సరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ రాజీలేని పోరాటం చేశారని తెలిపారు.గత ప్రభుత్వాలు అమలు చేయలేని వర్గీకరణను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేశారని చంద్రబాబుకు మాదిగలు, ఇతర ఎస్సీ ఉప కులాలు రుణపడి ఉంటారని ఆమె వెల్లడించారు. తెలుగుదేశం ఎస్సీ నాయకులు పల్లె పోగు ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మాదిగలకు అన్యాయం జరిగిందని మాదిగలను నిర్లక్ష్యం చేశారని తెలిపారు. సమాజంలో అసమానతలు తొలగించడానికి, పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమాలకు ఫలితం దక్కిందన్నారు. ప్రధాని మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు బీ ఎస్ కే పట్నాయక్ , దేవిన హరిప్రసాద్ ,సోంపాక చినబాబు, చుక్కా రమేష్, మల్లెపు సురేష్, బావిశెట్టి శ్రీను, పులి చేరి రమేష్, రాజు, తుపాకుల శ్వేత, సిహెచ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు...

## బందరు సినీ నిర్మాతగా మొదటి చిత్రంతోనే విజయం




**మచిలిపట్నం మార్చి 21: (వార్తాప్రభ ప్రతినిధి)**తెలుగు చిత్రాలలో కమెడియన్ గా పేరుపొందిన సప్తగిరి పెళ్లి కాని ప్రసాద్ సినిమాలో కథానాయకుడుగా నటించారు. శుక్రవారం విడుదలైన పెళ్లి కాని ప్రసాద్ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. కామెడీ సన్నివేశాలతో ఊహించని ట్విస్ట్ లతో సినిమా భారీ విజయనందుకుంది. తక్కువ బడ్జెట్ సినిమా లను ఇటీవల ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఈ తక్కువ బడ్జెట్ లో రూపొందించిన పెళ్ళికాని ప్రసాద్ సినిమా తో సప్తగిరి విజయం సాధించాడు. బందరు చిలకలపూడి కు చెందిన కే వై బాబు ఈ పెళ్లి కానీ ప్రసాదు సినిమాకి నిర్మాత గా వ్యవహరించారు. నిర్మాతగా వ్యవహరించిన మొదటి సినిమా తోనే బాబు విజయం అందుకున్నారు. బందర్ ప్రజలు నిర్మాత కేవై బాబును అభినందించారు. ఇలాగే ముమ్ముందు మరెన్నో విజయాలు అందుకోవాలని సినిమా రంగంలో నిర్మాతగా గుర్తింపు తెచ్చుకోవాలని, సినిమా విజయం సాధించినందుకు నగరంలోని ప్రముఖులు నిర్మాత బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునీ సినిమా విజయవంతం కావడంతో పివిఆర్ మాల్ లో సినిమా ప్రదర్శన అనంతరం అభిమానులు బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటుకి స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు ముందుకు రావాలి

### 52 వ,డివిజన్ కార్పొరేట్ ఉమ్మడి చంటి పిలుపు



**విజయవాడ పశ్చిమమార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేసవిలో బాటసారుల ,అనాధల,వృద్ధుల దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, ముందుకు రావాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ,డివిజన్ కార్పొరేట్ ఉమ్మడి చంటి పిలుపునిచ్చారు.శుక్రవారం బ్రాహ్మణ వీధిలో విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాలను 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) ప్రారంభించారు.అదేవిధంగా వేసవి కాలం ఎండలు ఎక్కువగా ఉన్నందున వృదులు, చిన్న పిల్లలును అవసరమైతే తప్ప బయటకి పంపించవద్ధని,స్వచ్ఛంధ సంస్థలు కూడా ముందుకు వచ్చి ప్రజలకు మజ్జిగ ,మంచినీటిని అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అప్పారావు,సతీష్ మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## డి మార్ట్ లో అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన

## విఎంసి ఫైర్ ఆఫీసర్స్





**విజయవాడ పశ్చిమ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శుక్రవారం ఉదయం సాంబమూర్తి రోడ్లో ఉన్న ఢీ మార్ట్ ని ఆకస్మిక తనిఖీ చేశారుఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ తనిఖీ లో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు: తహసీల్దార్



**అగళి: మార్చి 21: (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ భూముల పరిరక్షణ కు చర్యలు తీసుకుం టామని తహసీల్దార్ సుబ్బారావు తెలిపారు. శుక్రవారం అగళి తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత పరిరక్షణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో అన్యాక్రాంతమైన చెరువులు, కుంటలు, రస్తాలు, ఇతర ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకోవడానికి అందరు సమన్వయం తో భాగస్వాములై పనిచేస్తామని సూచించారు.

# ప్రజల క్షేమం, నగరాభివృద్ధి ప్రధాన లక్ష్యం

## - నగరమేయర్ రాయన భాగ్యలక్ష్మి




**విజయవాడ పశ్చిమ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల క్షేమం, నగరాభివృద్ధే లక్ష్యం అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో 2024 -25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ వివరాలు మేయర్ ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 40.9 కోట్లు తో 47.46కి సీసీ రోడ్లను, బీటీ రోడ్లు 6.80 కోట్ల రూపాయలుతో 4.33 కి మీ వేశారని, 15 ఫైనాన్స్ కమీషన్ లో గాలి నాణ్యతని మెరుగుపరచడం కోసం 24.91 కి మీ మేర 17 కోట్లు ఆమోదించారని, కొండ ప్రాంతంలో మెట్లు, ల్యాండింగ్, ట్రాంప్ లు కి 2.95 కోట్లతో పనులు పూర్తి చేశారని, 40వ డివిజన్ లో 1500 కే ఎల్ కెపాసిటీ గల రిజర్వాయర్ నీ 3.30 కోట్లతో పూర్తి చేశారని, వేసవిలో త్రాగునీరు అందించే విధంగా రిజర్వాయర్ నీ పూర్తి చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొచ్చారని ప్రకటించారు. అలాగే 46వ డివిజన్ లో 500కే ఎల్ కెపాసిటీ గల రిజర్వాయర్ 90%పనులు పూర్తి చేశారని తెలిపారు. 8.32 కోట్ల తో గద్దె వెంకట్రామయ్య నగర్ నుండి నందమూరి నగర్ వరకు 1500 కే ఎల్ కెపాసిటీ రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టారని, 15 వ డివిజన్ లో రామ లింగేశ్వర నగర్ లో 4 కోట్లతో 1500 కే ఎల్ కెపాసిటీ రిజర్వాయర్ నిర్మించారని, ఇప్పటికే 90%పనులు పూర్తి అయ్యాయని భాగ్యలక్ష్మి తెలిపారు. క్రీస్తురాజుపురం కొండ ప్రాంతంలో 4కోట్లతో 200 కెనాల్ కెపాసిటీ త్వరలోనే పూర్తి చేస్తారని, అమృత్ లో 83.74 కోట్లతో 18.64 కిమీ నీటి సరఫరా కోసం రెహమాన్ పార్క్ లో, గుణదల కార్మెల్ నగర్ లోన ,మున్సిపల్ ఎంప్లాయీస్ లేఔట్ లో 4 రిజర్వాయర్లు కట్టారని, 45 ఎమ్ ఎల్ టి ఫిల్ట్రేషన్ పనులు పురోభివృద్ధిలో ఉన్నాయని అన్నారు. 30 వ డివిజన్ లో దావు బుచ్చయ్య కాలనీలో 1.5 కోట్లతో 4.5 కిలోమీటర్ల పైప్ లైన్ వేశారని. 3.29 కోట్లతో 3 కిమీ పైపింగ్ లైన్ పనులు చేపట్టారని, 14.16 కోట్లతో 3 నియోజక వర్గాలు డ్రైనేజీ లను నిర్మించారని, 1.9 కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ 33.54 కిమీ నిర్మాణ పనులు చేపట్టారని, 6కోట్లతో విద్యాధర పురంలో ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నారన్నారు. 17.4 కోట్లతో 320 మీటర్ల పొడవుతో రైల్వే అండర్ బ్రిడ్జిని నీ మధురానగర్ లో ప్రారంభించి, ప్రజలకి అందుబాటులోకి తీసుకొచ్చారని, డాగ్ కెన్నెల్స్,పిగ్ షెడ్ లు ఏర్పాటు చేశారని,అమృత్ 2.0 ఫైనాన్స్ కమిషన్ లో ఈ ఎల్ ఎస్ ఆర్, డి ఎల్ ఎస్ ఆర్ పనులు,74.36 కోట్లతో 25%పనులు పూర్తి చేశారని, 3 నియోజక వర్గాల్లో 73 కోట్లతో పార్కులు, కెనాల్ సుందరీకరణ చేశారని, 12000 టన్నుల చెత్తని మూడు ప్రధాన కాలువల్లో నుండి తీశారని తెలిపారు. ఆస్తి పన్నులు 109.23 కోట్ల ఆస్తి పన్ను ఈ సంవత్సరంలో వసూలు అయింది. ఖాళీ స్థలాల పన్ను 9.80 కోట్లు వసూలు అయిందని,18.46 కోట్లు నీటి పన్ను వసూలు అయింది. సేవేజ్ చార్జెస్ 18కోట్లు వసూలు అయిందని,6.59 కోట్లు వాటర్ మీటర్ ఛార్జీలు వసూలు చేశారని,మొత్తం 163.8 కోట్లు రెవిన్యూ ఆదాయం 2024 కి గానూ వచ్చిందని తెలిపారు.పట్టణ ప్రణాళిక లో 1216 దరఖాస్తులు లేఔట్ రెగ్యులర్జేషన్ స్కీం 2020 లో భాగంగా 26కోట్ల 25లక్షల ఆదాయం వచ్చిందని ఆమె వెల్లడించారు.ఎన్టీఆర్ పెన్షన్ 67117,, మందికి రూ.28కోట్ల 84లక్షలు ఇచ్చారని, కారుణ్య నియామకం ద్వారా 10 మందికి ఉద్యోగాలు ఇచ్చారని, పార్కులు, షాపులు, కళ్యాణ్ మండపాలు, కమ్యూనిటీ హాల్,ఆడిటోరియం, కర్మల భవన్ ల నుంచి 19.20 కోట్లు వచ్చిందని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రజల క్షేమం నగరాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఎల్లప్పుడూ పని చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా, వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో శ్రీకర కోఆపరేటీవ్ సొసైటీ శాఖ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, మార్చి 21(వార్తా ప్రభ ప్రతినిధి):** శ్రీకర కోఆపరేటివ్ మ్యూచివల్లీ ఎయిడెడ్ కోఆపరేటీవ్ సొసైటీ నూతన శాఖను ఇబ్రహీంపట్నంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ టి.నాగరాజు, ఫిన్వెస్కో హెూల్డింగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాలుగా ఖాతాదారుల మనలను పొందుతూ నేడు ఇబ్రహీంపట్నంలో నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయటం శుభపరిణామని తెలిపారు. శ్రీకర మ్యాక్స్ ఆర్థిక సాధికారితపై దృష్టి సారించి డిపాజిట్లుపై అధిక వడ్డీ, వ్యాపార, మహిళా సంఘాలకు రుణాల ద్వారా ఆర్థిక చేయూత అందిస్తుందన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీ మరియు పరిసర ప్రాంత ప్రజలు సంస్థ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలు మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేసి చెక్కులు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమ్యకీర్తన, సీఐ. చంద్రశేఖర్, శ్రీకర మాక్స్ అధ్యక్షుడు చంద్రశేఖర్, బ్రాంచి మేనేజర్ సాయి, వివిధ బ్రాంచిల ప్రతినిధులు పాల్గొన్నారు

# మాట ఇచ్చారు! మాట నిలబెట్టుకోవాలంటూ!

## సీఎం చంద్రబాబు నాయుడు కి ఉగాది పచ్చడిని, పంపించబోతున్న వాలంటీర్లు



**విజయవాడ పశ్చిమ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ హనుమాన్ పేట సిపిఐ కార్యాలయం లో వాలంటీర్ రాష్ట్ర కార్యదర్శి గంటా మమత అధ్యక్షతన వాలంటీర్ సమావేశంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు మాట్లాడుతూ గత సంవత్సరంలో ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ కూటమి ఏర్పడిన చంద్రబాబు నాయుడు ఉగాది పచ్చడి తిని వాలంటీర్లకు తీపి కబురంటూ, ఉద్యోగ భద్రత కల్పిస్తానని, నెలకి 5000 రూపాయలు ఏం సరిపోతాయి, పెరిగిన డీజిల్, పెట్రోల్,గ్యాస్, నిత్యవసర సరుకులు ధరలకు అనుగుణంగా పదివేల రూపాయలు గౌరవ వేతనం పెంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో కూడా అనేక సభల్లో చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ , పురుందేశ్వరి , వాలంటరీ వ్యవస్థని కొనసాగిస్తాను, మిమ్మల్ని ఎవరిని తొలగించం, కొనసాగిస్తామంటూ నమ్మ పలికారు, అధికారంలోకి వచ్చిన తర్వాత 10 నెలలు గడుస్తున్న మా సంగతి తేల్చకుండా, గత ప్రభుత్వం 2023 ఆగస్టు నెలలో మీ జీవో రెవెన్యూ చేయలేదని, చెప్తూ చేతులు దులుపుకోవడం సరికాదన్నారు, 2023 ఆగస్ట్ నుంచి 2024, మే నెల వరకు పది నెలల పాటు ప్రభుత్వా ఖజానా నుంచి 5000 గౌరవ వేతనం ఎలా వచ్చాయని ప్రశ్నించారు, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 10 నెలల కాలంలో వాలంటరీ వ్యవస్థను తప్పుదారి పట్టించిన ఆఫీసులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు, 2,60,000 వాలంటరీ కుటుంబాలతో పాటు,ప్రజానీకానికి కూడా తెలియజేయాలి అని కోరారు. 2024, జూన్ నెల నుంచి నవంబర్ 23 వ తారీకు వరకు ఆన్లైన్లో హాజరు ఎలా ఏపించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరు నెలల్లో కూడా ప్రభుత్వం సచివాలయ సెక్రెటరీ ద్వారా మా సేవలను ఉపయోగించుకొని ఒక్క పైసా చెల్లించలేదని దయపట్టారు. మార్చి 30 ఉగాది సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల వాలంటీర్లు సీఎం చంద్రబాబు నాయుడు కి ఉగాది పచ్చడి పంపించాలని పిలుపునిచ్చారు. మా వాలంటీర్లు పంపించిన ఉగాది పచ్చడి తిని గతంలో మీరు ఇచ్చిన హామీని తీపికొబురుగా మార్చి తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు షైని, నరేష్, కళ్యాణ్, శివ పార్వతి, స్వప్న, దమ్ము రమేష్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు నోటి ఆరోగ్యం కాపాడుకోవాలి

## నిమ్రా దంత వైద్య కళాశాల నోటి ఆరోగ్య వారోత్సవాల ముగింపు సభలో చీఫ్ ఇంజనీర్ నాగరాజు



**ఇబ్రహీంపట్నం మార్చి 21(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రతి ఒక్కరు శరీర ఆరోగ్యంతో పాటు నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ టి. నాగరాజు. నిమ్రా దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాలు శుక్రవారం నాడు ముగిసాయి. ముగింపు వారోత్సవాల సభకు ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్టీ టి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ టి. నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దంత సమస్యలు అంతకంతకు పెరుగుతున్నాయని వాటి నివారణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ సరిగా ఆరోగ్యంతో పాటు నోటి కాపాడుకోవాలని సూచించారు. నోటి వ్యాధి నివారణ పట్ల అవగాహన కల్పించడానికి నిమ్రా దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో కార్యక్రమాలకు తన సహకారం ఉంటుందని అన్నారు. ఆదివారం నుంచి నేటి వరకూ నిమ్రా దంతవైద్య కళాశాల నోటి ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా నిర్వహించారు. వివిధ కార్యక్రమాల వివరాలను ప్రజా దంత ఆరోగ్య విభాగం ప్రొఫెసర్ హెడ్ డాక్టర్ ఎస్ సురేష్ వివరించారు. దంతాలు మరియు నోటి ఆరోగ్యం కోసం మేమేం చేయాలి అనే అంశంపై వ్యాసరచన నిర్వహించి,పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. తమ హాస్పిటల్ ద్వారా వివిధ రకాల దంత వ్యాధులకు సేవలతో సహా సమగ్ర వైద్యం అందిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ సాహిత్య రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షురాలు జోని కుమారి వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులు, వివిధ పోటీలలో గెలుపొందిన నిమ్రా దంతవైద్య కళాశాల విద్యార్థులకు అధ్యాపక బృందం, అతిథులు కలిసి సర్టిఫికెట్లు, మెమెంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్ ప్రసాద్, రామానంద్, డాక్టర్ శ్రీనివాస్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుపై కంకర తొలగించండి సారు..



**ఇబ్రహీంపట్నం మార్చి 21(వార్తా ప్రభ ప్రతినిధి):** నేషనల్ హైవే 65 పశ్చిమ ఇబ్రహీంపట్నం డివైడర్ వద్ద ఓవర్ లోడుతో వెళ్తూ లారీలు కంకర రోడ్డుపై జారవిడిచాయి. దీంతో రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారు. రోజులు గడుస్తున్న నేషనల్ హైవే అధికారులు రోడ్డుపై కంకర శుభ్రం చేయకపోవడంతో వాహన చోదకులు, పదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా స్పందించి శుభ్రం చేయాలని కోరుకుంటున్నారు.

# బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో నృత్య కళార్చన




**విజయవాడ పశ్చిమ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై శుక్రవారం సాయంత్రం కన్నుల పండుగగానృత్య కళార్చన నిర్వహించారు. కళారాధ్య,సకల కళలకు ఆరాధ్యదేవతయైన ఆది పరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం నృత్యప్రదర్శన భక్తులు ఆకట్టుకున్నాయి. విజయవాడ కు చెందిన కళాబృందం అమ్మవారికి నృత్య కళార్చన నిర్వహించారు. నృత్యాచార్య శ్రీమతి భాగవతుల సౌమ్య ఆధ్వర్యంలో...వైష్ణవి భార్గవి ,అఖిలాండేశ్వరి ,శివ స్తుతి ,కట్టెదుర వైకుంఠం తందనానరామాయణ శబ్దం....తదితర కీర్తనలకు 25మంది కళాకారులు లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేశారు. ప్రదర్శన అనంతరం కళా బృందానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి,ప్రసాదములు అందజేశారు.

# అమ్మ హాస్పిటల్ లో మైనర్ బాలికకు అబార్షన్

**● ఈ సంఘటనపై జిల్లా వైద్యాధికారులు మొద్దు నిద్ర విడాలంటున్న స్థానికులు ● విచారణ పేరుతో విలేకరులను తప్పుదోవ పట్టిస్తున్న మెడికల్ ఆఫీసర్ ● ఇష్టారాజ్యంగా ప్రైవేట్ హాస్పిటల్ల తీరు ● చోద్యం చూస్తున్న జిల్లా వైద్యాధికారులు ● కాసుల కోసం కక్కుతి పడడమే దీనికి కారణమా? ● ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు**




**తొర్రూర్ మార్చి 21(వార్తా ప్రభ)** గత కొంతకాలంగా తొర్రూరు పట్టణంలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్ అబార్షన్లకే అడ్డగా మారాయని స్థానికులు చెప్పుకొస్తున్నారు. కాసుల కోసం కక్కుతి పడుతూ ప్రైవేట్ హాస్పుటల్స్ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న జిల్లా వైద్యాధికారులు మాత్రం మొద్దు నిద్ర విడతలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తొర్రూరు ప్రాంతంలో ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఏ సంఘటన జరిగినా, ఆ సంఘటనను కప్పిపుచ్చుకోవడం కోసం, జిల్లా వైద్య అధికారులని ప్రలోభాలకు గురి చేయడం ఆనవాయితీగా మారిందని, దానిలో భాగంగానే వైద్యాధికారులు కూడా, జరిగిన సంఘటనలను, మాఫీ చేస్తూ పోతున్నారని, వదంతులు వినిపిస్తున్నాయి. కానీ స్థానిక ప్రజలు మాత్రం ఇది నిజమే అంటున్నారు. దీనికి కారణం స్థానిక జిల్లాకు చెందిన వ్యక్తి డిఎం %డ% హెచ్ ఓ గా ఉండడం మూలంగానే, ఈ ఘటనలకు కారణం అవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత నాలుగు రోజుల క్రితం కూడా సూర్య దినపత్రికలో తొర్రూర్ లో, ప్రైవేట్ వైద్యం బలే పసందు అంటూ కదనం ప్రచురించినప్పటికీ, దానిపై జిల్లా వైద్యాధికారులు ఎలాంటి స్పందన లేకపోవడం, హాస్పిటల్స్ పై ఎలాంటి తనిఖీలు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. శుక్రవారం సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్న అమ్మ హాస్పిటల్ లో, నరసింహుల పేట మండలం కి చెందిన ఓ 16 ఏళ్ల మైనర్ బాలికకు అబార్షన్ చేస్తున్నారని సమాచారాన్ని, మీడియా ప్రతినిధులకు తెలియగానే ఉటా ఊటీ నా అక్కడికి వెళ్లిన తర్వాత, స్థానిక మెడికల్ ఆఫీసర్ రెవిన్యూ ఆర్ ఐ, పోలీస్ అధికారులు కూడా అక్కడికి రావడం జరిగింది. ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లుగా మూడు గంటలసేపు మెడికల్ ఆఫీసర్, డాక్టర్ కూర్చుండే ఛాంబర్ లో కూర్చొని, బయటికి వచ్చిన తర్వాత మీడియా వివరణ అడిగితే, ఘటన జరిగింది వాస్తవమేనని, చెబుతూ ఈ సంఘటనకు హాస్పిటల్ బాధ్యత కాదని, తప్పుడు సమాచారాన్ని అందియడంతో చర్చనీయాంశంగా మారింది. మీడియా గట్టిగా నొక్కి ప్రశ్నించగా సమాధాన్ని దాటవేస్తూ, పోవడం విశేషం. జిల్లా వైద్యాధికారులు స్థానిక మెడికల్ ఆఫీసర్ ,ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిన పరవాలేదు కానీ ప్రైవేటు హాస్పటల్లో సంక్షేమమే తనదిగా పనిచేస్తున్నారని, దానికి ఆమె చెప్పిన సమాధానమే, పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. చైల్డ్ వెల్ఫేర్ ర్ చైర్ పర్సన్ నాగవాణి వివరణ కోరగా, మేము కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పడం జరిగింది. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై న్యాయ విచారణ చేపట్టి, అమ్మ హాస్పిటల్ దుర్మార్గమైన చర్యలకు కొమ్ముకాస్తున్న జిల్లా వైద్య అధికారులపై, స్థానికమెడికల్ ఆఫీసర్, పై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని, హాస్పిటల్ దురాగతాలకు కళ్లెం వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే?

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో ఘనంగా నారా దేవాన్ష్ పుట్టిన రోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనవడు, విద్యా, ఐటి శాఖ మంత్రి కుమారుడు నారా దేవాన్ష్ 10వ,పుట్టిన రోజు వేడుకలు ఐటిడిపి టీమ్ వర్తికూటి నితిన్ కుమార్ ఆధ్వర్యంలో గురునానక్ కాలనీలోని ఎంపికేశినేని శివనాథ్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వర్తికూటి నితిన్ కుమార్ కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) దేవాన్ష్ కి ఆశీస్సులు తెలిపారు. తాతకి తగ్గ మనవడిగా , తండ్రి తగ్గ తనయుడిగా నిండూ నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, టిడిపి నాయకులు వేదవ్యాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.





సేవ కన్సల్టెన్సీ ప్లానర్ అండ్ డిజైనర్ సంస్థ తరఫున దావతే ఇఫ్తార్ కార్యక్రమానికి షేక్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందరిపై ఆ అల్లా దయ ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘ రాష్ట్ర నాయకులు ఎం బి కృష్ణ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా సయ్యద్ మౌస్ ఇన్, మహమ్మద్ అస్లం ఐజాస్ తదితరులు పాల్గొన్నా చిత్రం **–వార్త ప్రభ, హైదరాబాద్**

# ఆటల్లో గెలుపోటములు సహజం - టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 21: (వార్తాప్రభ ప్రతినిధి)** భద్రాద్రి జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం, పాల్వంచ మండలం కేంద్రంలో దంతెలబోర గ్రామ పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో 5 మండలాల వాలీబాల్ టోర్నమెంట్ సీజన్ 2 నిర్వహిస్తున్నారు. మండల స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ పోటీలకు ముఖ్య అతిధిగా హాజరైన టీపీసీసీ హాజరై నాగా సీతారాములు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువతకు సత్సంబంధాలు మెరుగుపర్చలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీలలో క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబరుస్తూ జిల్లా, జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతా యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని, ఏఆటలోనైనా గెలుపు, ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలన్నారు. ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండలని అపుడే విజయం తమ చెంతకి చేరితుందని అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా నైపుణ్యాభివృద్ధి చేసుకొని క్రీడలపై దృష్టి సారించాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున పోటీలను నిర్వహిస్తున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కొత్తగూడెం పట్టణ ఓబిసి అధ్యక్షులు జయప్రకాష్, ఓబీసీ నాయకులు బొబ్బల వెంకట యాదవ్ ,బొల్లం ఉదయ్ కుమార్ యాదవ్, రవికుమార్, సాయి చందు, స్థానిక నాయకులు కోంద్రు ప్రసాద్, పాలెబోయిన నాగరాజు, శ్రీలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**గార్లదిన్నె:మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సైబర్ మోసాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గార్లదిన్నె ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎవ రైనా అపరిచితులు బ్యాంక్ అధికారులమని, మీరు లక్కీ డ్రాలో గెలుపొందారని ఫోన్ చేస్తే నమ్మొద్దన్నారు. అలాగే ఆధార్, ఏటీఎం పిన్ నంబర్, ఓటీపీ నంబర్లు అడిగితే చెప్పవద్దన్నారు. ఓటీపీలు చెబితే బ్యాంకు ఖాతాలో నగదు సులువుగా కాజేస్తారన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే.. ఉక్కుపాదంతో అణిచివేయండి

● గుడివాడ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణపై.... టౌన్, రూరల్ సిఐలతో సమావేశమైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,మార్చి 21 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ ప్రజల శాంత్రి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పోలీస్ అధికారులను కోరారు. స్థానిక రాజేందర్ నగర్లోని తన స్వగృహంలో నియోజకవర్గ పరిధిలోని రూరల్, వన్ టౌన్, టూ టౌన్ సిఐలైన సోమేశ్వరరావు, శ్రీనివాస్, నాగరాజు లతో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గంజాయి నియంత్రణ, క్రికెట్ బెట్టింగ్స్, తదితర అంశాలపై మాట్లాడిన ఎమ్మెల్యే రాముకు.. శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సిఐలు తెలిపారు. రౌడీ షీటర్ల కదలికపై నిఘా ఉంచామని, గంజాయి, క్రికెట్ బెట్టింగులను అరికట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని టౌన్ సిఐలు తెలిపారు. టిడ్కో కాలనీలో అసాంఘిక శక్తులు ప్రబలకుండా ప్రత్యేక పోలీస్ టీం ఏర్పాటు చేశామని రూరల్ సోమేశ్వరరావు చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అరాచక శక్తులు ఎంతటి వారైనా కచ్చితంగా అణిచివేయాలని అధికారులతో ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ముఖ్యంగా గంజాయి, క్రికెట్ బెట్టింగ్ల భారిన పడి యువత నష్టపోకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. టీడ్కో మరియు సమీపంలోని ఎన్టీఆర్ కాలనీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే రాము ఆదేశించారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకూడదు : ఎమ్మెల్యే రాము

● మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,మార్చి 21 (వార్తాప్రభ) :** ప్రస్తుత వేసవి సీజన్లో గుడివాడ ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకూడదని.. ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాస్, మున్సిపల్ ఇంజనీర్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్, ఎమ్మెల్యే రాము పలు అంశాలపై మాట్లాడారు. త్రాగునీరు, శానిటేషన్ పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. శివారు ప్రాంతాలకు సైతం త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకూడదని రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానము కాలక్షేప మండపం అభివృద్ధికి విరాళాలు..

**గుడివాడ,మార్చి 21 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసియున్న విఘ్నేశ్వరస్వామి దేవస్థానమునకు చెందిన కాలక్షేపం మండపం అభివృద్ధి నిమిత్తం పట్టణానికి చెందిన పలువురు దాతలు విరాళాలు ఇచ్చారని ఆలయ ఈవో వై.శ్రీనివాసరావు (వాసు) తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో దాతలు మూడెడ్ల రామారావు భార్య లక్ష్మీరంగ రూ.51,000, ఏఈ బరిగెల రాధాకృష్ణ, సుజాత దంపతులు రూ. 25,000, అడబాల దుర్గాప్రసాద్, నాగశ్రీ దంపతులు రూ.10,116, చంద్రశేఖర్, ఉషాదంపతులు రూ.10,116, పంచకర్ల వెంకట్, సుమతి దంపతులు రూ.5,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారినీ దేవస్థానం వేదపండితులు వారికి ఆశీర్వచనములు అందజేసారు. అలాగే వారిని దేవస్థానం ఈ.వో వాసు, ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ మరియు ధర్మకర్తలు తదితరులు సత్కరించారు.

## రూ. 6200 కోట్ల బకాయిలు విడుదల పట్ల హర్షం

● డెమొక్రటిక్ రాష్ట్ర అధ్యక్షులు డీ.శ్రీను



**విజయవాడ,మార్చి 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్లకు, గత నాలుగు ఏళ్లుగా చెల్లించవలసిన బకాయిల చెల్లింపు కార్యక్రమంలో భాగంగా 6,200 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఆర్థిక శాఖ ఉన్నతాధికారులను ఆదేశించడం హర్షనీయమని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను అన్నారు. ఈ బకాయిలు విడుదలకు కృషి చేసిన ఏపీ జె.ఎ.సి అగ్ర నాయకులు కె.వి శివారెడ్డి. ఎ. విద్యాసాగర్ కు డెమొక్రటిక్ పిఆర్టియు పక్షాన అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. త్వరలోనే మిగిలిన బకాయిల చెల్లింపు కు చర్యలు తీసుకోవాలని 12 వ పిఆర్సి ఏర్పాటుకు దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## సమస్యలు పరిష్కరించేందుకే.. ప్రజా వేదిక నిర్వహిస్తున్నాం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● రూరల్ మండలం చౌటపల్లిలో ప్రజా వేదిక నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

● వినతిపత్రాలు ఇవ్వడానికి విశేషంగా కదిలివచ్చిన గ్రామ ప్రజానీకం..





**గుడివాడ,మార్చి 21 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రజలందరూ పాలు పంచుకోవాలని.. గ్రామాల అభివృద్ధికి అందరం కలిసి నడుద్దామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నేతలతో కలిసి ప్రజల నుండి వినతులను ఆయన స్వీకరించారు. ప్రజావేదికలో వచ్చిన వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే రాము.. అధికారులతో మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అస్తవ్యస్త పాలనతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న త్రాగునీటి, రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ఆ దిశగా ముందుకు వెళుతూ ఇప్పటికే అనేక గ్రామాల్లో సమస్యలు పరిష్కరించినట్లు ఆయన తెలియచేశారు. సమస్యలను తెలిపేందుకు ప్రజలు ముందుకు రావాలని.. అందరూ కలిసి ముందుకు సాగితేనే గత ప్రభుత్వం చేసిన నష్టాల నుంచి బయటపడతామన్నారు. అసెంబ్లీ సమావేశాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, లేదా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం తాను అందుబాటులో లేకపోయినా ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజలు తమ సమస్యలను తెలియచేయవచ్చనీ ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, గ్రామ సర్పంచ్ వెలగలేటి రమ్య, ఎంపిడిఓ విష్ణుప్రసాద్, టిడిపి నాయకులు అట్లూరి రమణ ప్రసాద్, వర్రే నాగరాజు, జి. రాజేష్, టి. వీర రాజు, బందారు సాయిబాబు, గుమ్మడి రాజు, సూరపనేని నగేష్, వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరావు, యలవర్తి దేశాయ్, అట్లూరి సత్యంబాబు, ఆర్.ఐ నాగబాబు, పంచాయతీరాజ్ ఏ.ఈ. సూరిబాబు, ఆర్డబ్ల్యుఎస్ ఏ.ఈ కిస్మత్ రాణి, అగ్రికల్చర్ ఏ.ఓ. అనంతలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వి.హరికృష్ణ, దేవి చరణ్, విఆర్వో శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళింగ సామాజికవర్గ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి..

● గొల్లపూడి బీసీ భవన్ నందు సమావేశం నిర్వహించిన కళింగ కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ల సమావేశం.. సామాజిక వర్గ సమస్యలపై వినతిపత్రం అందజేసిన కార్పొరేషన్ డైరెక్టర్లు..



**విజయవాడ,మార్చి 21 (వార్తాప్రభ) :** రూరల్ మండల పరిధిలోని గొల్లపూడి బీసీ భవన్ నందు గురువారం మధ్యాహ్నం కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు ఆధ్వర్యంలో డైరెక్టర్ల బోర్డు మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కళింగ కార్పొరేషన్ ద్వారా కళింగ సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం ద్వారా చేయవలసిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రముఖ దేవాలయా క్షేత్రాలు (పెద్ద తిరుపతి శ్రీశైలం) నందు వసతి గృహం మరియు ఫంక్షన్ హాలు నిర్మాణానికి స్థలము మరియు నిధులు కేటాయించాలని తీర్మానించడం జరిగినది. ముఖ్యంగా నియోజకవర్గాల్లో కళింగ సామాజిక వర్గం జనాభా ఉన్నచోట కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడానికి స్థలము మరియు ఆర్థిక వనరులు మంజూరు చేయాలని తీర్మానించారు. అలాగే గత ప్రభుత్వం తిరుపతిలో దర్శనం మరియు వసతికి సంబంధించి కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్ల యొక్క సిఫార్సు లెటర్స్ అనుమతించింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం కూడా దాన్ని కొనసాగించాలని తీర్మానించడం.. అలాగే కళింగ సామాజికవర్గ ప్రజలకు వ్యవసాయం ముఖ్యవృత్తి కావున వ్యవసాయానికి సంబంధించిన యంత్రాల లోన్లు విషయంలో సబ్సిడీ ఇవ్వాలని తీర్మానించడం జరిగినది. సమావేశం అనంతరం ఈ ఎజెండా పత్రాన్ని ఎ.పి.బి.సి.ఫైనాన్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. ఉమాదేవికి కార్పొరేషన్ డైరెక్టర్లు అందజేశారు.

## దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం




● శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్

**గుంటూరు,మార్చి 21 (వార్తాప్రభ) :** దేశం అభివృద్ధి లో ముందుకు వెళ్లాలంటే యువత పాత్ర చాలా కీలకం గా ఉంటుందని, అదే విదంగా ప్రతి ఒక్కరి ఆలోచన దేశాన్ని ప్రగతి పథంలో నడిపే విదంగా ఉండాలని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ చెప్పారు.స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈరోజు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి పేర్కొన్నారు. సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ .కె. వి. బ్రహ్మం మాట్లాడుతూ దేశం మనకేం ఇచ్చింది కాదు మనం దేశానికి ఏమి ఇచ్చాము అనే ఆలోచన ప్రతి ఒక్క భారతీయునిలో రావాలని చెప్పారు. గౌరవ అతిధిగా విచ్చేసిన విజయ ప్రకాష్ నారాయణ (స్టేట్ స్పోక్స్ పర్సన్, ఆంధ్రప్రదేశ్, బి జె పి ) మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఆలోచన అనే నినాదమే వికసిత్ భారత్ అని చెప్పారు.ప్రొఫెసర్ వి దివ్య తేజో మూర్తి ( యన్ యస్ యస్ కో ఆర్డినేటర్, నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు ) మాట్లాడుతూ యువత ఆలోచనలకు పదును పెటిదే గొప్ప స్థాయికి వెళ్ళవచ్చని చెప్పారు.పోటీలకు సంబందించి న్యాయ నిర్ణేతలుగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఏ శేష గిరి ( విశ్రాంత యమ్ ఆర్ వో ),బి. మల్లి కార్జున రావు (సౌత్ ఇండియా రీజనల్ సెక్రటరీ ), డాక్టర్ బి ఉదయ ప్రకాష్ (డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ),కుమారి కిరణ్మయి దేవిరెడ్డి ( యూత్ ఆఫీసర్, నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు), యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ గార్లు మరియు జిల్లా స్థాయి లో పోటీలకు వచ్చిన విద్యార్థులు, యన్, యస్, యస్ వాలెంటర్స్ పాల్గొన్నారు.

## కర్ర కట్ట నిర్మాణం కలగానే మిగిలింది

● రద్దీ సమయములో తిరుపతమ్మ భక్తులు ఇక్కట్లు...



**పెనుగంచిప్రోలు, మార్చి 21 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం కు ప్రతినిత్యం వేలాది మంది భక్తులు అమ్మవారు దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలి వస్తుంటారు. ముఖ్యంగా శుక్రవారం, ఆదివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రైవేటు వాహనాలలో భారీగా తరలిరావడంతో ప్రధాన రహదారులు లో వ్యాపారస్తులు రోడ్లపైకి చొచ్చుకు రావడంతో వాహనాల రాకపోకల కు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ రహదారులు మొత్తం చిన్నగా ఉండటంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సమయంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడి గంటల కొలది వాహనాగారులు ట్రాఫిక్ లో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు ముఖ్యంగా ఆదివారం రోజు సమస్య మరింత జట్టలమవుతుంది భక్తులు అమ్మవారి దర్శించుకున్న అనంతరం మునేటి అవతల నున్న మామిడి తోటలో బంధువులకు విందు ఏర్పాటు చేసుకునేందుకు వెళ్లి.. వచ్చే సమయంలో ట్రాఫిక్ నిలిచిపోతుంది. ప్రధానంగా పోలీస్ స్టేషన్ కూడలి ఆలయానికి వెళ్లే రోడ్డు మున్నేరు వంతెన మున్నేరు కాలవ కూడలి లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. మధ్యాహ్నం వాహనాలన్నీ ఒకేసారి రోడ్డుపై రావడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోతున్నాయి. వాటిని క్రమబద్ధరించుటలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారు. వాహనాలు దారి మళ్లింపు లో సరైన విధానాన్ని అనుసరించడం లేదు. ముఖ్యంగా ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటుచేసిన దుకాణదారులు రోడ్లపై చొచ్చుకు రావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. దీనివలన ఆలయం వద్ద నుండి పోలీస్ స్టేషన్ సెంటర్ వరకు వాహనాలు ట్రాఫిక్ లో చిక్కుకుంటున్నాయి.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య నానాటికి పెరుగుతూ ఉండటంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనాలు క్రమబద్ధీకరించేందుకు పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద నుండి వన్ వే ఏర్పాటు చేసి ఆలయం వద్దకు వెళ్ళిన తర్వాత ఆలయం వద్ద నుండి కాజువే వరకు కరకట్ట నిర్మాణం జరిగితే చాలావరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించవచ్చని స్థానికులు తెలుపుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కరకట్ట నిర్మాణం కొరకు ప్రయత్నాలు చేసిన అవి కార్యరూపం దాల్చడం లేదు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతితులు ప్రత్యేక దృష్టి సారించి కరకట్ట నిర్మాణం త్వరతగతిన పూర్తయ్యేలా చూడాలని భక్తులు స్థానికులు కోరుతున్నారు.

## నేడు ప్రపంచ జల దినోత్సవం..

● ప్రపంచ జల దినోత్సవం 22 మార్చి 2025 - థీమ్, ప్రాముఖ్యత & చరిత్ర

● నీటి పొదుపుపై స్ఫూర్తిదాయక ట్వీట్ చేసిన 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి.సుబ్రహ్మణ్యం..






**గుడివాడ,మార్చి 21 (వార్తాప్రభ) :** ఈనెల మార్చి 22, ప్రపంచ నీటి దినోత్సవం (జల దినోత్సవం) సందర్భంగా దీని యొక్క ఆవశ్యకతను తెలియజేయడం కోసం, నీటి వాడకంలో మార్పులను ప్రేరేపించడానికి ఇది మనకు ఒక మంచి అవకాశంగా, అలాగే ఈ 2025 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ జల దినోత్సవం యొక్క థీమ్ (లోగో) హిమనీ నదుల సంరక్షణగా పేర్కొనడం జరిగింది. ఈ సహజ నీటి వనరులను రక్షించడం మరియు స్థిరమైన భవిష్యత్తుకు మనంతట మనమే మార్గాలను నిర్ధారించులకోవలసి ది చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ. జి.సుబ్రహ్మణ్యం గారు తెలిపారు. ప్రపంచంలోని అత్యంత విలువైన వనరు "నీరు" దీనిని మనం సద్వినియోగం చేసుకోవాలి, నీటిని అత్యంత అమూల్యంగా వాడుకోవాలని భూగర్భ జలాలను పెంచడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని, ఇంకుడు గుంటల ఏర్పాటుకు వీలైనంత వరకు ఎక్కువగా ఏర్పరుచుకొని వాటిని సంరక్షించాలని, అలాగే నీటిని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, అనవసరంగా వృధా చేయరాదని పరిశుభ్రమైన నీరు త్రాగడం ప్రతిఒక్కరి హక్కు అని తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించడం, డంపింగ్ను తొలగించడం మరియు ప్రమాదకర రసాయనాలు విడుదలను తగ్గించడం, పర్వతాలు, అడవులు, చిత్తడి నేలలు, నదులు, జలాశయాలు మరియు సరస్సులు వంటి నీటి సంబంధిత పర్యావరణ వ్యవస్థలను రక్షించడం మరియు పునరుద్ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అప్పుడే సుస్థిర అభివృద్ధి ఉంటుందని, పరిశుభ్రమైన నీటిని పొందడం వల్ల ఆరోగ్యం మరియు శ్రేయస్సు బాగుపడుతుందని భావి యువత భవష్యత్తుకు అది ఎంతో అవసరం అని చైర్మన్, మండల న్యాయసేవాధికార కమిటి శ్రీ జి.సుబ్రహ్మణ్యం గారు పేర్కొన్నారు.

## ఆలిండియా కరాటే పోటీలలో పతకాలు సాధించిన గౌతమ్ స్కూల్ విద్యార్థులు




**గుడివాడ,మార్చి 21 (వార్తాప్రభ) :** ఈనెల మార్చి 16వ తేదిన మచిలీపట్నం లోని పోలీస్ ఫంక్షన్ ప్లాజా నందు జె.ఎస్.కె.ఎస్ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 జరిగాయి. అందులో గుడివాడకు చెందిన గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనమైన ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. 14 సంవత్సరముల లోపు బాలుర, బాలికల వ్యక్తిగత కటా విభాగములో బి. అఖిల్ కార్తికేయ, బి.చాతుర్య, కె.దీపక్ కృష్ణ సాయి లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు మరియు 11 సంవత్సరముల లోపు బాలికల వ్యక్తిగత కటా విభాగములో ఎల్. పార్వతి ప్రథమ స్థానం మరియు 10 సంవత్సరముల లోపు బాలుర, బాలికల వ్యక్తిగత కటా విభాగములో వై.కీర్తి వర్షిణి, కె.వేదశ్రీ నాగేంద్ర కుమార్, టి. శాన్వి లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. గెలుపొందిన విద్యార్థులను మరియు కోచ్ ఎన్. వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ శ్రీ సత్యారామ్, శ్రీ లక్ష్మీప్రసాద్, శ్రీమతి జ్యోతి, శ్రీమతి ప్రశాంతి లు అభినందించారు.

## ఇంటర్మీడియట్ లో తెలుగు సబ్జెక్టు ఐచ్ఛికం చేసే ఆలోచన ప్రభుత్వం విరమించు కోవాలి



**రాజమహేంద్రవరం,మార్చి 21 (వార్తాప్రభ) :** ఇంటర్మీడియట్ లో తెలుగు సబ్జెక్టు ఐచ్ఛికం చేసే ఆలోచన ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని ఇంటర్మీడియట్ తెలుగు అధ్యాపకుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం కాకినాడలో జరిగే ఇంటర్మీడియట్ స్పాట్ క్యాంపు గేటు ఆవరణలో డా.వొలుపు కనకరాజు,మాణిక్యం గొర్ల,పవన్,శివకృష్ణ,శ్రీరామ మూర్తి,జోగిరాజు, సూర్య నారాయణ,రాజశేఖర్,ఈగల వెంకన్నబాబు తదితరుల ఆధ్వర్యంలో క్యాంప్ ఆఫీసర్ జిజికె నూకరాజు ని కలిసి వినతి పత్రం అందజేశారు.తొలుత తెలుగు అధ్యాపకులు ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీగా ప్రదర్శన చేసి నిరసన తెలిపారు.ఇంటర్ లో తెలుగు సబ్జెక్టు ఐచ్ఛికం చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా తెలుగుభాషకు అన్యాయం జరగడం పై తెలుగు భాషాభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారని వాపోయారు.ఈ నిరసనకు ఇంటర్మీడియట్ జూనియర్ అధ్యాపకుల సంఘం నాయకులు వెంకటరమణ,వివిధ సంఘాల నాయకులు మద్దత్తు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు ఎస్.దుర్గా ప్రసాద్ సుజాత,రామలక్ష్మి,శ్రీదేవి,సంబరాల రాంబాబు,జోగిరాజు,పలివెల శివాజీ,మచ్చెర్ల శ్రీనివాసరావు,లోవరాజు, దడాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వనదుర్గమ్మ 8వ వార్షికోత్సవం

● భారీ అన్నసమారాధన



**కిర్లంపూడి,మార్చి 21 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో వేంచేసియున్న వనదుర్గమ్మ వారి 8వ వార్షికోత్సవం పురస్కరించుకొని భారీ అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించారు.జేజే లు గురువు పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు సూర్య దత్త ,మోహన్ దత్త వారి ఆధ్వర్యంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జేజేలు గురువు మాట్లాడు తూ అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ కోర్కెలు తీర్చే తల్లి అని భక్తులు కోర్కెలు నెరవేరడంతో భారీ సంఖ్యలో తరలి వచ్చి అమ్మ వారిని దర్శినం చేసుకుంటారు అన్నారు.జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అమ్మ వారిని దర్శించు కొన్ని ప్రతేక పూజలు చేపట్టారు. కర్రి శ్రీను, వెలుగుల సూరిబాబు,చింతల సత్యానందరావు, చింతల విజయ్ కుమార్ ,దంటా సుబ్బారావు, అమ్మసాల యువరాజు, కర్రి సాయి, మర్ర సుబ్బారావు, మరోటి గోవిందు, దంతా సరేష్, జనపరెడ్డి శివ, పుర్రి రాంపండు పలువురు ఉన్నారు .

# దాతల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఎదగాలి-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

- డా॥ ఎల్. హెచ్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన
- ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ పథకం నుంచి రూ.3.90 కోట్లు నిధులు మంజూరు





**మైలవరంమార్చి 21 (వార్తాప్రభ) :** దాతల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఎదగాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని డాక్టర్.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ పథకం నుంచి మంజూరైన రూ.3.90 కోట్ల నిధులతో మూడు అంతస్తులతో కూడిన ఫౌండేషన్ టు న్యూ అకాడమిక్ బ్లాక్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు డా.లకిరెడ్డి హనిమిరెడ్డి తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇల్ల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ పథకం భారతదేశంలోని విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ఉన్నత విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తుందని తెలిపారు. మైలవరం ప్రాంతంలో ఉన్న బిడ్డలందరూ బాగా చదువుకోవాలనే దృఢమైన సంకల్పంతో లకిరెడ్డి హనిమిరెడ్డి , రూపాయి, రూపాయి పోగు చేసి ఇక్కడ విద్యాభివృద్ధికి ఖర్చు పెడుతున్నారని, ఇలాంటి దాత లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థిని, విద్యార్థులపై ఉందన్నారు. కళాశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ఇళ్ల రవి ని అభినందించారు. ఆయన సేవలు ఇక్కడే కొనసాగించడానికి తన వంతు ప్రయత్నిస్తానన్నా రు.అలాగే కళాశాల మైదానంలో అడ్డుగా ఉన్న విద్యుత్తు లైన్ మార్చేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు.మైలవరంలో 1984లో బీసీ బాలికల వసతి గృహానికి అప్పట్లో తన తండ్రి, మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారని మళ్ళీ ఇప్పుడు తాజాగా బాలికల వసతి గృహ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు.ఈ భవన నిర్మాణానికి కూడా త్వరలోనే శంకుస్థాపన చేస్తానని వెల్లడించారు. దీనికి నిధులు కేటాయించిన మంత్రి నారా లోకేష్, మంత్రి బాల వీరాంజనేయ స్వామి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే మైలవరం లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ను యూనివర్సిటీగా మార్చేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**సైకిల్ పై ఇంటింటికి వెళ్లి వైద్యం చేసిన డబ్బులతో స్థలం కొన్నాను:లకిరెడ్డి హనిమిరెడ్డి..** సుమారు 57 సంవత్సరాలు క్రితం మైలవరం పరిసర ప్రాంతాలలో సైకిల్ పై ఇంటింటికి వెళ్లి వైద్యం చేయగా వచ్చిన డబ్బులతో ఈ కాలేజీ స్థలం కొనడం జరిగిందన్నారు. మొత్తం 6ఎకరాల లో డిగ్రీ కాలేజీ కోసం బిల్డింగ్ మొదలు పెట్టినప్పుడు చాలామంది హేళన చేశారని అన్నారు.అయినా వెనకడుగు వేయలేదనీ, అదృష్టం కొద్దీ కళాశాల ప్రిన్సిపాల్ గా ఇల్లా రవి వచ్చిన తరువాత కళాశాల అభివృద్ధి బాటలో నడుస్తుందని, ఇక్కడ చదువుకున్న పిల్లలు చాలా మంది ఉద్యోగాల్లో స్థిరపడ్డారని అదే నాకు సంతోషమన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఇ డబ్ల్యు ఐడిసి ఈఈ రాయన్న, గోపాల్ (కృషి కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్),లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి,కళాశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**తిరుమల,మార్చి 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన సతీమణి భువనేశ్వరి, కుమారుడు మరియు ఏపీ హెచ్ఆర్డీ మంత్రి లోకేష్, కోడలు బ్రహ్మిణి, మనవడు చి.దేవాన్ష్ తో కలిసి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ముఖ్యమంత్రి ఆలయంలోకి ప్రవేశించారు.మహద్వారం వద్దకు చేరుకోగానే టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, అర్చకులు కలిసి ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద నమస్కరించిన అనంతరం ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ వకుళమాతను, ఆలయ ప్రదక్షణగా వచ్చి విమాన వేంకటేశ్వరస్వామి, సబేరా, భాష్యకార్ల సన్నిధి, యోగనరసింహస్వామివారిని దర్శించుకుని హుండిలో కానుకలు సమర్పించారు.శ్రీవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి స్వామివారి శేష వస్త్రాన్ని అందించారు. తరువాత రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం, విశ్వావసు నామ సంవత్సర పంచాంగం, డైరీ, క్యాలెండర్, అగరబత్తులు, పంచగవ్య ఉత్పత్తులను చైర్మన్, ఈవోలు అందించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, పనబాక లక్ష్మీ, ఎం.శాంతా రామ్, నన్నూరి.నర్సిరెడ్డి, జీ. భాను ప్రకాష్ రెడ్డి, ఎస్ .నరేష్ కుమార్, పి.రామమూర్తి, సౌరభ్ హెచ్.బోరా, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# అన్నప్రసాదాలు వడ్డించిన ముఖ్యమంత్రి, కుటుంబసభ్యులు




**తిరుమల,మార్చి 21 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీవారి దర్శనానంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు.ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడుతూ టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని భక్తులు ముఖ్యమంత్రివర్యులు వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు. తమ మనువడు నారా దేవాన్ష్ 11వ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో ఒక్కరోజు అన్నప్రసాదానికి అయ్యే రూ.44లక్షల ఖర్చును ఆన్‌లైన్ ద్వారా విరాళంగా అందించారు.

# గృహ సాధికార కమిటీల నియామకానికి నాయకుల కసరత్తు



**పెడన,మార్చి 21 (వార్తాప్రభ) :** గ్రామాల్లో గృహ సాధికార కమిటీ ల టిడిపి నాయకులు కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండల నాయకులు కమిటీల నియామకానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు స్థానిక పార్టీ ఆఫీసులో నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. నియామకానికి సంబంధించి మండల స్థాయి నాయకులు విధివిధానాలను గ్రామస్థాయి నాయకులకు వివరించారు. 60 మంది ఓటర్లకు ఇద్దరు సభ్యులను నిర్మించాలని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శలపాటి ప్రసాద్ తెలిపారు. ఇద్దరిలో తప్పనిసరిగా ఒక మహిళ ఉండాలని కోరారు. మహిళను నియమించడానికి అవకాశం లేనప్పుడు ఇద్దరు పురుషులను నియమించాలని కోరారు. నియామకం పొందిన సభ్యుడు తప్పనిసరిగా బూత్ కమిటీలో మెంబర్ అయి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల లిస్టులను నాయకులకు పంపిణీ చేశారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుడిసేవ రామారావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ మండల తెలుగు యువత అధ్యక్షుడు కట్టా సతీష్ చోడవరం నందమూరు నీటి సంఘాల అధ్యక్షులు గూడవల్లి భద్రాచలం పరసా నాగరాజు మండల బీసీ సెల్ విభాగం అధ్యక్షుడు పరసా కామేశ్వరరావు ఇతర నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు ఊసా జ్వాలా బాబు కాగిత వాసు అనగాని అంకాలరావు యర్రం శెట్టి దేవేంద్ర ప్రసాద్ పంద్రాజు హరిబాబు గాజుల వేణు కన్నెపాటి సాయికిరణ్ యాదవ్ చెన్నూరి శేఖర్ మట్టా వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లాను అభివృద్ధి పరచండి..

- తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్ వినతి



**హైదరాబాద్,మార్చి 21 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి వికారాబాద్ జిల్లా అభివృద్ధి గురించి "భేరి" విన్నవించడం జరిగింది. వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రివర్యులు మరియు అసెంబ్లీ స్పీకర్ గా మీ రు ప్రాతినిధ్యం వహిస్తూన్నందుకు చాలా సంతోషదాయమని "భేరి" పేర్కొంటూ స్పీకర్ ను సత్కరించారు. హైదరాబాద్ పట్టణానికి ఆనుకుని కూతవేటు దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లాలో అభివృద్ధి లేక ముఖ్యంగా పల్లె ప్రాంతాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని స్పీకర్ దృష్టికి "భేరి" ప్రతినిధి బృందం తీసుకెళ్లడం జరిగింది. వికారాబాద్ జిల్లా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భాగంగా ఉన్నప్పుడు నాయకులు అభివృద్ధి చేయలేదని ప్రజలు వాపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ సొంత జిల్లాను పట్టించుకొని అన్ని విధాల అభివృద్ధి చేయాలని స్పీకర్ ని కోరడం జరిగింది. వికారాబాద్ జిల్లాలో సుమారుగా 75% రోడ్లన్నీ అద్వానంగానే తయారై, యాక్సిడెంట్లు జరుగుతున్నాయనీ, బాలింతలు.. వయోవృద్ధులు దవాఖానకు వెళ్లాలంటే కష్టంగా ఉందన్నారు. వేసవి కాలంలో కూడా నీటి ఎద్దడి రావచ్చునని, దయచేసి త్రాగునీటి కరువు రాకుండా ప్రజలను కాపాడి నీటి సరఫరా పెంచి వృద్ధిపరచాలని "భేరి" బృందం కోరడం జరిగింది. ప్రభుత్వ స్కూల్స్ తో నిర్వహణ అత్యంత దారుణంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ ని కలిసిన వారిలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అధ్యక్షులు అశోక్ యాదవ్, గొర్ల కాపరుల అధ్యక్షులు మధు యాదవ్, అభిమానులు, పెద్దలు పాల్గొని స్పీకర్ కి వికారాబాద్ జిల్లా అభివృద్ధి గురించి విన్నవించడం జరిగింది. స్పీకర్ పాజిటివ్ గా స్పందించి పూర్తి సహాయం చేస్తానని ముఖ్యమంత్రి తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న నియోజకవర్గ వైసీపీ శ్రేణులు



**విస్సన్నపేట,మార్చి 21 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో భాగంగా తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్, తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, డి దామోదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెపాం లక్ష్మయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, ఎంపీటీసీ గద్దల మల్లయ్య, మసీదు కమిటీ చెల్లెలి పెద్దిల్లె అధ్యక్షులు బాజీ బాబా తిరువూరు ఏఎంసి మాజీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి, వార్డ్ మెంబర్ ఎల్ పవన్, సాదుపాటి కోటేశ్వరరావు ఆప్షన్ నెంబర్ దస్తగిరి బాజీ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన మంత్రి పార్థసారధి



**ఆగిరిపల్లి,మార్చి 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి నూజివీడు టిడిపి ఆఫీస్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను ఆగిరిపల్లి మండల ఈదర గ్రామానికి చెందిన పల్లగాని నాగరాజు కొన్ని రోజుల క్రిందట యాక్సెడెంట్ జరిగింది.వారి కుటుంబానికి అండగా నిలవాలని గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ ని చెక్ ను అందజేశారు.ఈవిషయంపై గతంలో లబ్ధి పొందిన వారంతా మంత్రి కొలుసు పార్థసారథి ,సర్పంచ్ దొండపాటి ఏసు పాదం లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న సామినేని ఉదయభాను



**విజయవాడ, మార్చి 21 (వార్తాప్రభ) :** విజయవాడ రూరల్ మండలం, పి.నైనవరం గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నేత పుచ్చకాయల నాగరాజు, మండల సంయుక్త కార్యదర్శి షేక్ రిజ్వాన్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. ముస్లిం ఉపవాస దీక్ష పరులతో కలిసి నమాజ్ చేసిన అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ రంజాన్ అంటేనే ఒక నియమ నిష్టలతో కూడుకున్న పండుగని, నిబద్ధతతో ఎలా జీవనం సాగించాలో చాటిచెప్పే ఓ వేడుక అన్నారు. అలాంటి పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు పఠిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం, అల్లాహ్ ను ఆరాధించడం సమాజానికి మంచి సందేశమన్నారు. శాంతి సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉంటేనే జీవన సాఫల్యతకు నిజమైన నిర్వచమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ శాంతి సామరస్యంతో మెలగాలని, కులమతాలకు అతీతంగా పండుగలను అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.బి ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి డైరెక్టర్ మండలి రాజేష్, విజయవాడ రూరల్ మండలం అధ్యక్షులు పొదిలి దుర్గారావు, ఉమ్మడి జిల్లా సెక్రెటరీ బండ్రెడ్డి రవి, మండల ఉపాధ్యక్షులు పసుపులేటి భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి శివశంకర్, కొండవీటి ఈశ్వర్ రావు, జితేంద్ర, డాక్టర్ నైనవరం గ్రామ అధ్యక్షులు సిరిపరపు కృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పురం శెట్టి నరసింహారావు, అన్నంశెట్టి నాగరాజు, చప్పిడి నాగేశ్వరరావు, గుర్రం మురళీకృష్ణ, వీర మహిళలు మేకల స్వాతి, సాగన బోయిన సుభాషిణి, పెంకల సుకన్య , తదితరులు గ్రామ పార్టీ నాయకులతోపాటు గ్రామ ప్రజలు ముస్లిం మైనార్టీ నాయకులు మత గురువులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# ఆవనిగడ్డ లో ఆపరేషన్ గరుడ..

- మెడికల్ షాపులలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు.
- నిషేధిత మందులు స్వాధీనం .



**అవనిగడ్డ,మార్చి 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గరుడ టీమ్ బృందం కృష్ణాజిల్లా, అవనిగడ్డ లోని మెడికల్ షాపులలో తనిఖీలు చేపట్టింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఐజీ రవికృష్ణ నేతృత్వంలో విజిలెన్స్ ఎస్పీ కె.నగేష్ బాబు బృందం మెడికల్ షాపులలో మందులకు సంబంధించిన రికార్డులను, స్టాక్ ని పరిశీలించి, షాపు నిర్వహణలో అనేక లోపాలు ఉన్నట్లు గుర్తించి, అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్, నిద్ర మాత్రలు, ఆల్ప్రజోలమ్, రెస్టిల్, ట్రెమడల్ వంటి మందులను స్వాధీన పరచుకున్నారు. ఈ సందర్భంగా ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ అవనిగడ్డ లోని భార్గవ మెడికల్స్ లో సుమారు 55000 రూపాయల విలువైన ఎన్డిఎస్ మందులను స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .దీనిపై సమగ్ర నివేదికను రూపొందించి తగిన విచారణ చేపడతామని, ఎన్డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు.ఈ యాక్ట్ కింద కేసు నమోదయితే పది నుండి ఇరవై సంవత్సరాల వరకు శిక్ష పడొచ్చని అనారు.ఇప్పటికే వేలల్లో నిషేధిత మందులు అమ్మకాలు చేసినట్లు గుర్తించామన్నారు.ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎస్పీ కె.నగేష్ బాబు, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్, డ్రగ్ ఏడీ అనిల్ కుమార్, అవనిగడ్డ డిఎస్పి విద్యశ్రీ, సిఐ యువకుమార్, ఎస్ ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన చక్రపాణి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,మార్చి 21 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాపర్స్ వీడియో గ్రాపర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. పలువురు ఫోటో గ్రాపర్లు, జర్నలిస్టులు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కళ్ళేపల్లి నారాయణారావు, సీనియర్ ఫోటో గ్రాపర్స్ అంబళ్ల వెంకట రంగారావు, మోగంటి వెంకటేశ్వరరావు, ఘంటా శ్రీనివాస్, వేల్పూరి రంగబాబు,కర్ణికోట చిన్ని, వల్లభనేని ప్రభాకరరావు, కొప్పుల మహేష్, కోలపల్లి మల్లేశ్వరరావు, వీర్ల జోజిబాబు ,ఉప్పు హీల్స్ బాబు, దాసరి కళ్యాణ్ , డీకొండ బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188